విడి ప్రతి ౧ అణా

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 102585 ఆగష్టు ౩ వ తేది ౧౯౩౬ సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ | త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౨౫

శా. శ. ౧౮౫౮ శ్రీ ధాత సం॥ శ్రావణ శు॥ ౧౫ సోమవారము. ౨౮ మహా దేవరు ౧౩౪౫ ఫ.

పంచదార పరిశ్రమ

పి. వి. రమణారావుగారు
బి. యస్సి. (ఆనర్సు) టెక్నాలజీ

కోయంబత్తూరు రకపు వ్యాప్తి

కోయంబత్తూరులోని చెఱకు పరిశోధనాలయమున పెంపొందింపబడిన రకములు చాల పేరుపొంది, హిందూదేశమునంతను ఆక్రమించినవి. దక్షిణము వాటి జన్మస్థానమైనప్పటికి, వాటిని పెంచుభారమును ఉత్తర హిందూస్థానము వహించినది. ఉత్తరదేశములలో చాలమట్టుకు మామూలురకములు మూలపడి, కోయంబత్తూరు రకములకు తావిచ్చినవి. ఇండియాలోని చెఱకుపంటలో మొత్తముపైన నూటికి ౭౨ పాళ్లు కోయంబత్తూరురకములే ఆక్రమించినవి, ఇందులకు కారణము వాటి గుణములే సమ్మతలయును.

[illegible] తూరు రకములవల్ల లాభములు

[illegible] రకములకై ఈ క్రొత్తరకములు [illegible] పరిశ్రమాలయముల [illegible] గా నున్నవి. దక్కను భూ[illegible] చాలబాగుగా ఈరకములకై వినియోగింపబడినది. మద్రాసురాజధానిలో మరి చెప్ప వలసినది లేదు. రైతుల కనుకూలములు తక్కువశ్రమగలిగి ఎక్కువ లాభమును పొందుటలో గలుగుచున్నవి. ఈకోయంబత్తూరు రకములకు నడుమువంచి పనిచేయ నక్కరలేదు. ఖర్చుకూడ చాల తక్కువ. [illegible]ప్పటికిని ఎకరమువిలువమాత్రము అధికముగానే పొందుచున్నది. స్థానిక రకములు [illegible] 14–20 టన్నులు పంట ఇచ్చినచో ఈ క్రొత్తరకములతో ఎకరమునకు 25–3[illegible] టన్నుల ఫలితములు వచ్చును. కొన్ని జిల్లాలలో 30–40 టన్నులవరకు దిగుబడికూడ యున్నదట. మధుము కూడ తక్కువగలిగియుండుటచే ఈరకములు, [illegible] పెరుగుచున్నది. స్థానికరకములకు చాల కష్టపడి పనిచేయవలయును. ఇంత చేసినప్పటికిని అవి ఏజబ్బుచేతనో, అప్పుడప్పుడు క్షీణించుటగలదు. పైగా వాటికివచ్చు ఫలి[illegible] తక్కువగానున్నది. కొన్నిరకములు శుద్ధ చొప్పదంటె చేయుండును. ఈ స్థానికరకములలోని మంచిగుణములన్నిటిని ఒక్కచో [illegible] చేర్చుచు క్రొత్తరకములలోనికి దింపుటచే క్రొత్తరకములు చాల ఉపకారులగుచున్నవి. [illegible] పరిస్థితులకు తగినరకములను యెంచుకొనుటకు వీలగుచున్నది. వాటిలో చాలరకములు [illegible] రెండవసంవత్సరముకూడ పంటలిచ్చుచున్నవి. ఇట్టి పంటను "రటూను" అందురు. [illegible] మధురసమును [illegible] కాని [illegible] రైతులకు [illegible] కొన్ని

౧౪ వ అధ్యాయము

కోయంబత్తూరు చెఱకు

కొన్ని సమయములయందు మాత్రమే "రటూను"ను సాగనిత్తురు. స్థానిక రకములు సాధారణముగా అన్ని ముదరరంగులలోను ఉండి పరిశ్రమాలయములలో తంటాలు తెచ్చుచున్నవి. కోయంబత్తూరు రకములు ఇంత అన్యాయము గాదు, అంతేకాక ఈరకములు అంతగా వర్షముపై ఆధారపడుటలేదు. మంచుదెబ్బతినవు, నిలవయుంచిన చెఱకు మాధుర్యమును గోల్పోవును. ఇదికూడ క్రొత్తరకములలో తక్కువయనియే చెప్పవచ్చును. పరిశ్రమలవారికి గుణములు ముఖ్యముగా అనుకూలములు. స్థానికరకములు ఎక్కడవేసినచో అక్కడే వేయవలయును, క్రొత్తరకములట్లుగాక ఒకచోటనే గుంపుగా వేల ఎకరములకొద్ది సాగుబడి చేయుటకు వీలుగానుండుటచే పరిశ్రమాలయమునకు వలయుచెఱకునంతను చుట్టుపట్ల వేయుటకును, కావలసిన చెఱకు అతిశీఘ్రముగా పరిశ్రమాలయము చేరునట్లు చూచుకొనుటకును కొంత సహాయపడుచున్నవి.

వివిధరకములు

ఈకోయంబత్తూరు రకములలో ౨౧౩ కోయంబత్తూరు సుప్రసిద్ధమైనది ఇది అన్నిరకముల చెఱకుకంటెను ఎక్కువ వ్యాపించియున్నది. అన్నివిధముల శీతోష్ణ పరిస్థితులకు సరిపోవుచున్నది. హైదరాబాదులో గూడ ఇది పరిశోధింపబడి, పేరుపొందినది. Sweet Results of bitter experience" అనువ్యాసముతో జూలై ౧౯౩౫ నాటి "హైదరాబాదు ఫార్మరు"ను పత్రికలో, హైదరాబాదు రాజ్యాంగమునందలి వ్యవసాయ డైరెక్టరుగారీవిధముగా ఈరకమును గురించివ్రాసిరి "హైదరాబాదులో దాదాపు ౧౫౦౦౦ ఎకరములలో నెం. ౨౧౩ "కోయం" సాగుబడిలోనున్నది. దీనిలో ౭౦౦౦ ఎకరములవరకు ఒక్క నిజామునాగరము పరిసరభూములలోనేయున్నది. ఆప్రదేశములలో ఈరకము చాలవృద్ధిలోనికివచ్చి పేరుపొందినది. అది చాల గట్టిగానుండి నక్కలు మొదలగు జంతువులకో [illegible] వీలుగాకయున్నది. మామూలు రకములవలె గడకర్రల సహాయ మక్కరలేకయే నిలువుగా పెరుగుచున్నది. గాలిదెబ్బ తాగుచున్నది. అది అన్నివిధములయిన పరిస్థితులకు సరిపోయినది. అన్నివిధములైన భూములయందు అనుమానములేక పెరుగుచున్నది.

మిట్టపల్లపు నేలలచే చెదరక వృద్ధిచెందుచున్నది. కొండప్రదేశములలోను, పల్లపు ప్రదేశములలోను, డెల్టా ప్రదేశములలోను, మెరకప్రదేశములలోను, సమభూములలోనుకూడ పెరుగును. వర్షాధారముకొద్దిగాయున్నను పెరుగును. వర్షము ఎక్కువైనను నిలుచును. ఎండవేడికి తాళును రటూను కొప్పు నిచ్చుచున్నది ఈరకము పల్లపుభూమిలో పరిశోధన చేయబడినది. అమితముగా వర్షములు కురిసినవి రెండు నెలలు నీటిలో మునిగిపోయినది అయినప్పటికి చెక్కుచెదరక నిలిచినది. ౨౮౦ కోయంబత్తూరు స్థానికరకము, నెం ౨౮౭౫ పి. ఓ. జె. రకము కలిపి పరిశోధింపబడినవి. మంచుదెబ్బ, గాలిదెబ్బ, విపరీతముగ తగిలినది స్థానికరకము పడిపోయినది. మిగిలినవి నిలచినవి. నెం ౨౯౦ కోయంబత్తూరు ఆధిక్యమును వహించినది. నెం. ౨౧౩ కోయం. ఎర్రరంగు ఉన్నది. బెల్లము తయారుచేయునప్పుడు తంటాతెచ్చును. కాని పరిశ్రమాలయమున చక్కెరను చేయునప్పుడు తెల్లగా తప్పుకొనుచున్నది. బెల్లము వండుటకు నెం. ౨౯౯ కోయం. నెం. ౨౪౪ కోయం. మొదలైనవి నెం. ౨౧౩ కోయం. కన్న సహాకారులగనున్నవి. పరిశ్రమకుమాత్రము నెం ౨౧౩ కోయం. చాల అనుకూలము. దానిలో అనేక శక్తులు గుమిగూడినవి. "రెడురాటు" మొదలగురోగములను "తెలుపుతంటు" మొదలగువాటిని దరికెరానీయకున్నది. అత్యుత్తమమైన చెఱకులని దీనికిపేరు. నెం ౨౧౩ కోయం. కొద్దిగా పసుపువర్ణముగల చక్కెరనిచ్చుచున్నది. కాని బ్లీచిచేయగానే ఆరంగుకూడ పోయి తెల్లనిచక్కెర వచ్చుచున్నది. ఈచక్కెర ఖాండును పోలియుండును. కాని ఖాండుచక్కెరవిషయమున నెం.౨౧౩కోయం.మిగతా సీడ్లింగురకములతో (నెం.౨౪౪కోయం.నెం.౨౯౦కోయం. మొదలగునవి) సరిపోయినవి సరిపోకలదు నెం ౨౦౫ కోయం. నమూకష్టము, పసుపురంగుచక్కెరదిగుచున్నది. ఈరంగును బ్లీచిచేయుటకష్టము. కాని నెం ౨౦౫ కోయం. తక్కువ ఎరువుతోనే పెరుగుచున్నది. రాటూనుకూడ నిచ్చుచున్నది. దానిరంగుచక్కెరను ఒకవిధమైన ఆకరింపేరంగు నిచ్చుచున్నది

హెచ్. యం. ౬౦౦, వాక్సిరెడ్, మంజల్ బి. ౧౫౨౭, ౧౯౯ మొదలగుమంజ్లీసరుసుమ స్త్రీమారీషియస్ [దేశీపండా] మరియు పి. ఓ. జె 33 మొదలగురకములోనివి, కోయం, ౨౪౪ కోయం. ౨౭౧ కోయం. ౨౯౦ మొదలగు కోయంబత్తూరు సీడ్లింగులు మాధుర్యముగల రసము నిచ్చుచున్నవి. ఈరసములో రెడ్యూసింగు సుగర్ చాలతక్కువ. అని (శ్రీవాత్సవగారి Olan pan system) లో చెప్పబడినది. పైరకములతో పల్చగానుండి సెంట్రీఫ్యూగలులో సులభముగా [illegible] వీలగు మాసకిటును మంచిరకపు చక్కెరను ఇచ్చుచున్నవి.

ఫాండా, కాణెంగి రకము యక్షరివి. మంచుదెబ్బ [illegible] జనవరిలో పక్వమునకు రాదు. బొంబాయిరాజధానిలో పేరుపొందినవి రటూను పంటనిచ్చు తరగతులలో తక్కినదివాటిని చేర్చవచ్చును. ఇవి మొత్తముపై హిందూదేశమంతటను వ్యాపించియున్నవి. స్థానిక రకములు కోయంబత్తూరు క్రొత్తరకముకూడ కలిపి ఇప్పట వ్యవహరింపబడినవి. ౧ వైట్ ట్రాన్సుపరెంటు ౨ మంజావు ౩ బి ౨౦౭౮ డి. ౧౯౯, ౫ వైట్ వెస్టుపండా ౬ యస్. ౪౮ ౭ నాసిక్ ఖాదియా ౮ ముంబాసా ౯ ధండ్ ౧౦ కోయం. ౨౦౫ ౧౧ కోయం ౨౧౦. ౧౨ కోయం. ౨౧౩ ౧౩ కోయం ౨౭౧. ౧౪ పి. ఓ. జె. 33. ౧౫ బి, ౨౪౭. ౧౬ వాక్సీరెడ్ ౧౭ రెడ్ మారిషియస్ ౧౮ కోయం. ౨౧౪ ౧౯ స్ట్రిప్డు మారిషియస్ ౨౦ ఏ, ౪౨ మున్నగునవి.

స్థానిక రకములలో ఎక్సాటిక్ రకములని కొన్నిటిని వేరుచేయవచ్చును. వీటినిగురించి ఎస్. ఎం. శాదిగారి "హిందూదేశపు పంచదారపరిశ్రమలో" ఇట్లు పేర్కొనబడినవి.

౧ ఆస్సీమారిషియస్ ౨ రెడ్ మారిషియస్ [మంచిచక్కెర నిచ్చుచున్నది] ౩ యస్. ౪౮ భోపాలులో చాల ఖ్యాతిగాంచినది. షహాజహానుపూరు పరిశోధనాలయమునుండి వచ్చినది. శంకర్రామనుగారు ఈ యస్. ౪౮ కి మూలము. జె. ౨౧౩ అని తలంచిరి. ఇది పొడుగుగాను గట్టిగాను ఉండును. పూత రాదాపూయును. అది ఫర్పుల్ రంగుగానుండును. ౪ ఏ, ౪౨ సన్ననిషాహాజహానుపూరు రకము. ౫ యస్. ౨౯ యూబారకము. దీనిలో పీచు ఎక్కువ. ఇదికూడ షాహాజహానుపూరునుండి వచ్చినదే ౬ కానెంగిర్ డి. ౧౯౯, వైట్(ట్రాన్సుపరెంట్ ౭/వాక్సిరెడ్ ౧౦ బి. ౧౫౨౭. ౧౧ యం./యం. ౨౪౪ ౧౨ బి. ౨౦౨ ౧౩ హెచ్, యం. ౬౦౦.

పైనుదహరింపబడిన కోయంబత్తూరు, [illegible] మొదలగురకములలో కొన్ని త్వరగాపక్వమునకువచ్చును. మరికొన్ని మార్చి–ఏప్రిల్ [illegible]

లలోవచ్చును వీటినిగమనించి పంటను పండించుటమూలమున పక్వమగుటకుగా డిసెంబరునుండి ఏప్రెలునెలవరకు చెఱకును పక్వమయ్యెడు యుగలుగుటకు వీలగుచున్నది నా ర్గూమా క్రొత్తసుళలన నవంబరు, డిసెంబరులలోకూడ పనియారంభించుటకు వీలగుచున్నది. కోయంబత్తూరు ౨౮౭మరియు జె.౨౪౭ ఆలస్యముగా పక్వమునకువచ్చును, కోయం ౨౧౩ దానిరాటూను త్వరగా పక్వమునకువచ్చును అనగా డిసెంబరు–జనవరి నెలలో కోయవచ్చును,

ఎకరమునకు ఎక్కువ పంట దిగినను రసములో ఎక్కువగా కొన్నిసమయములలో గడ ఏపుగా పెరుగుటవలన రెమ్మాసింగు సుగరు తుండుటచే మంచిరకపు బెల్లముగాని, చక్కెరగాని దిగుటయుండును రాను నెల దాటిన పిమ్మట ముక్కు వాటినచో గడ సరియైన కాలమునకు పక్వమునకు వచ్చుట లేదు అట్లు ఆలస్యము చేయుండి మళ్లీ పచ్చెవత్సరమే పక్వమునకు వచ్చుచున్నది. పూర్తి బాగుగా పూయు రకములలో సామాన్యముగా కోత ఆపుచేయవలసి వచ్చుచున్నది అట్లు ఆపుచేయుటమూలమున గడ తక్కువ మధురమును గలిగి యుండును ఒకేరకము చెఱకు కొన్నిస్థలములలో పూసినను, మరికొన్నిచోట్ల పూతపిచ్చుట లేదు. పూతపూయుగానె దానిలో పూతపూయని చెఱకుకన్న ఎక్కువమధురముండును. ఒకచోటకూడ ఒకగడ పూసెయు ఒకగడపూయక యుండుటయుకూడ కలదుగాదు. భూసారము కూడ ఈ భేదాలకు తోడ్పడుచున్నది పల్లపుచేలలో మధుర మెక్కువగానుండుటయు, త్వరగా పక్వమునకువచ్చుటయు కనబడును. మొరకభూములలో పంట కొంచమాలస్యమైనప్పటికిని కూడ కొంచెము తక్కువగానుండును ఫోస్ఫేటులు [Posphates] కొంతవరకు పంటను, మధురమునుకూడ అధికము చేయుచున్నవి.కోసినపంటను గానుగాడుట ఆలస్యమైనచో ఎండవేడిచేతను, నిలువయుండుటచేతను చెఱకుమధురమును క్రమముగా పోగొట్టుకొనుచున్నది. చెఱకుపైనుండు రంగుపదార్థము పరిశ్రమాలయమునందలి పరిశుభ్రపు పద్ధతులలో ఆటంకములు కలుగజేయుచున్నది. పర్పులు మారిషసులేక నల్లమురి నల్లరంగునిచ్చుటచే చక్కెరకూడ కొంతవరకు నల్లగా తయారగును. జె.౨౪౭కూడ నల్లగానున్నను అంతకష్టముగాదు చక్కెరపరిశ్రమాలయమునకు ముఖ్యముగా తెల్లని చెఱకు సులభముగా నున్నది వీటిలో బి ౨౪౭ కోయం ౨౧౩ ముఖ్యము. పర్పులు మారిషసు ఉత్తరసర్కారులలో బెల్లపుచెఱకని పిలువబడుచున్నది. ముఖ్యముగా అది బెల్లమునకే వాడబడుచున్నది. కోయం ౨౧౩ చక్కెర చెఱకని నామమును పొందినది.

సమాప్తము

శ్రీ శ్రీ శ్రీ

'సంతోషములో విఘ్నము'

ఏబీదకుటుంబములో పెంపొందితినో! మరియు ఎన్నికష్టములపాలయిన తరుపరి వ్యక్తురాలనయితినో! వివాహమయినతరుపరి ఇట్టికష్టముల నివారణకొఱకుగలదని తలచితిని. నేటివరకు మాతాపితరుల ఆపేక్షచే, మరియు బంధుమిత్రుల అనుగ్రహముతోను దూరముండితిని. కాని ఏబుద్ధిమంతులపాలయిన కౌగలవని తలంచితిని. ఏమగుచున్నదో? మొదటినుండి నేటివరకు నాఅదృష్టము ఈరీతి, కలలో తగులుకొనియున్నది దురదృష్టము ప్రతినిముషము నాకు అడ్డమువచ్చుచుండెను. నాసౌఖ్యము చిన్ననాటినుండి నేటివరకు ఎవరికొరకై, నాప్రాణములు గోదరిలుచుండెనో, నానుండి శైశ్వమాగమున నున్నది.

నేను నాలుగుసంవత్సరముల వయస్సువరకే పితృహీనురాలనయితిని. మరియు ఈసంవత్సరమె నాతల్లికిహీనురాలయినవ్యాకులతతో పిచ్చిదైతిని. ఇక నాసంరక్షణ,విద్యాభ్యాసము సక్రమముగజరుపుటకు, నన్ను ఆపేక్షచేసి సర్వభారములు వహించుబంధువులు యెవరును లేకపోయిరి ఇప్పుడుకొందరు భగవత్ప్రేరితులనన్ను

ఏమోయని ఇల్లువెళ్లితిని. సర్వేశ్వరుని అనుగ్రహముచే నాప్రయత్నములో జయముకలిగెను. ఈరోజు ఒకదుకాణముపయిన సిగిరెట్లు అమ్ముటకు ఉద్యోగములభించెను ఇట్టి దుకాణంయజమాని "మిస్టర్ రూజఫ్" మంచి ఉదారస్తుడును,ఆపేక్షగల బుద్ధిశాలియుండెను.

రెండవదినము నేను నిర్ణయమైన వేళకు సరిగా నాఉద్యోగముపై వచ్చితిని.అప్పుడు అయజమాని నన్ను తనగదిలోనికి పిలచినట్లు చెప్పెను.

"డార్ధీ–నీవుఇంక చిన్న ప్రా... సంతోషములేదు. నీవుయవ్వనమునకు వచ్చితివి. నీవసుకచే నీవుఅనుభవాలరీతిగా అగుదుట లేదు. కలియుగమహిమలను అనుభవించలేదు. నాదుకాణమునకు మంచిచెడ్డమనుష్యులు రాగలరు. కావున నీవువారితో జాగ్రత్తగా మెసులవలయును."

నేను నాయజమానుని ఆజ్ఞనుప్రవర్తించుట కువొప్పుకొంటిని. వందనములొసంగి నాఉద్యోగమునకువెళ్లితిని.

రామారెడ్డిపేట విశ్వనాథరావుగారు

అనువాదకులు.

ఒక అనాథాలయముయొక్క యజమానివద్దికి తీసికవెళ్లి, వారిస్వాధీనము చేసిరి. ఆసమయమున నేను ఆయజమానుని, నాజనకునిగాభావించి మరియు అతనిభార్యను తల్లిగా భావించితిని కాని ఎంతవరకు రక్తసంబంధమయిన ఆపేక్షకును, మరియు అలంకారసంబంధమయిన ఆపేక్షకును గొప్పభేదమున్నది

కొద్దిదినములేగడచెను, ఆయజమానిగారి భార్య ఎవరిని నేనుతల్లిగాభావించిఉంటినో ఆమెకునేను అసమాధానమైతిని. ఈ కారణముచే ఆయజమానుడు నన్ను వెడలగొట్టుటకు సిద్ధమాయెను.ఇక నేను నాఅదృష్టమును నిందించుచున్న ధాతిరుగుచుంటిని. ఇంతలో ఒక వృద్ధురాలునన్నుపైకముచ్చెను మరియు ఆమెనన్ను పుత్రికగాభావించెను నాకుకొద్ది గొప్పవిద్యాభ్యాసముకూడ చేయించెను. ఇప్పుడు నేను పదిహేను సంవత్సరముల వయస్సునకు వచ్చితినో లేదో ఈముసలితల్లికూడ పరలోకగతురాలాయెను.

ఇప్పుడుజగత్తులో నాకొరకు చీకటుల్లుకమ్మినట్లుఆయెను. కాని ఇప్పుడు నేను యవ్వనయోగ్యదశకువచ్చి మంచిచెడ్డగ్రహించుశక్తికలిగెను అప్పుడు నేను ఏదయిన ఉద్యోగములభించునో

మొదటిదినము ఏపురుషుడైతె సిగరెట్లుకొనుటకు వచ్చిఉండెనో ఆతడు నాతోమిక్కిలి ప్రేమతో మాట్లాడుచుండెను. అప్పుడు నేను గ్రహించితిని. ఆపేక్షయె పృథివిలోఎంతకఠినహృదయముకలవానినైన మోసపుచ్చి తనస్వాధీనపరచుకొనును. నేనుసహితము మిక్కిలిమృదువైన కంఠములో ఆతనిప్రశ్నలకు ప్రత్యుత్తరములు ఇచ్చుచుంటిని, మరియుఅతడు కోరినపదార్థములను మిక్కిలిగౌరవముతో ఇచ్చుచుంటిని. ఈయువకుడు "మిస్టర్ విల్యం" ఇతడు నాతో ముఖపరిచికన్న ఎక్కువఆపేక్షచేయుచుండెను. మరియు "డార్థి" నీవుఒకమంచి మనిషివి. నేను నీసౌందర్యమును, మృదువైన నీకోకిలస్వరముపై మోహించితిని. ఇకప్రతిరోజునేను ఈదుకాణంపైననే సిగిరెట్లు కొనుటకురాగలను, నీకు వ్యతిరేకభావము కలుగదుకదా!" ఇట్లనుచు మిస్టర్ విల్యం దుకాణమునుండి జరిగిపోయెను

అప్పుడేనేనిట్లు యోజించుచుంటిని వాస్తవముగా ఈపురుషుడు నాపై మోహించినాడా! కాని మోహముచాలచెడ్డది, మరియు నాకు ఏమాత్రము అనుభవములేదు. ఒకవేళ నాకు దీనిలో అపజయముకలిగెనేని నేను ఎందులోచేరినదానను కాను

పురుషులు కఠినహృదయులని కొందరుబాలికలు అనుచుండగావింటినికాని "విల్యం" ఈగాటిపురుషుడు కాడు. నేనుకేయుబగలు అతనివిషయములోనే ఆలోచించుచుంటినిది మరియు ప్రొద్దున వాడుకప్రకారం ఉద్యోగముపైవచ్చితిని, కాని "విల్యం" అంతకుమును పేఅక్కడికి వచ్చియుండెను నన్నుచూచి "డార్థి" నేను రాత్రంతయు నీవిషయమే యోచించుచుంటిని నేడునిశ్చయమే చేసుకొంటిని. నావెంటనిన్ను తీసికవెళ్లి వచ్చెదను. నాదంరోజు వివాహము చేసికొనగలను.

ఇతనిమాటలలో ఏమోమాయ ఉన్నట్లుగ తోచుచుండెను. అందుచేనేను ఏమాత్రము ఆలోచనచేయకయే అతనితోవెళ్లితిని.

"విల్యం" నన్నుఒక పేరవానిదుకాణమునకు తీసికవెళ్ళెను. కొన్ని మంచిరకములబట్టలనుసిద్ధముచేయించెను. తరుపరి మేమిద్దరము ఒకహోటల్ కు వెళ్లితిమి మరియు భోజనము చేయుచుంటిమి తరుపరి ఒకతోటలోనికి వెళ్లితిమి. అక్కడనే "విల్యం" నన్నుప్రియురాలిగా చేసుకొనుటకు తలచియుండెను,

ఇప్పుడే నేను "విల్యం" స్వాధీనమైతిని. అతనిమనసా నేను నిలచుట మరవరాయెను అతడుధనికుడైన యొకజమీందారునకు ఏకపుత్రుడు, కోట్లద్రవ్యమునకుఒకడేఅధికారస్థుడు లండనుకు భూసంచారముగురించి వచ్చియుండెను, ఇక్కడనాచూపుతో అతనిచూపు కలిసెను,

రాబోవుఆదివారము మావివాహము జరుపుకొనుటకు ప్రత్యేకము ఏర్పాటులుఆయెను, ఈసంగతి ఎవరిచెవిలోపడకుండెను, కానిఏరీతిగ విల్యతండ్రికి తెలిసెనదో? పాదిరిగారు వివాహక్రియలుజరుపుటకు సిద్ధముండెను విల్యంతండ్రిగారు చేరుకొనిరి. మరియు విల్యం ప్రక్కనుండి దొరకపట్టి ఇట్లనుచుండెను

"ఛీఛా. ఈరీతిగానేను సంపాదించినద్రవ్యమును నాశనముచేయగలవా? ఈ దుర్వ్యక్తిని నీవువివాహమాడి ఎప్పుడైన సుఖము ... వా? నేను ఇన్నిరోజులనుండి శ్రమించినకీర్తిని నీవుఇప్పుడు నాశనచితివా?

"విల్యం"పలువిధముల మన నేనుసహితము అతనిని పృదుకం తిమిలాడితిమి, కానిఅతడు ఎవం కుండెను, తక్షణమే తనపుత్రుని "విల్యం" ను తీసికవెళ్లెను.

విల్యం వెడలిపోయినతరువాత నేనునేలపై మూర్ఛిల్లిపడితిని. నేను స్మారకమువచ్చి ఆసుపత్రిలోవుంటిని. విల్యంనిర్దోషిఅగుటచే నేడుసహితము ఇతనికొరకు నామనసుతపించుచున్నది. నాదేహము దృఢమయినతరువాత ఆ ఆసుపత్రిలో "నర్సు" ఉద్యోగము చేయుచుంటిని. నేనుయిరువదిమూడుసంవత్సరముల వయసువచ్చేవరకు ఒకమంచి "నర్సు" అయితిని. కాని ఆదినములు జ్ఞప్తికి వచ్చుచుండెను, ఎప్పుడయితేచర్చిలో విల్యంతో వివాహమాడవల్సియుండెనో, ఆట్టిసమయమును నేను మనసుకంటిని పెండ్లిబట్టలు నేనుధరించినప్పుడు ఎంతసౌందర్యముగా కనబడుచుంటినో, హా! ఆదినములు స్వప్నమురీతిగాఆయెను.

నేను, నేటివరకు విల్యంతరవాత ఎవరితోనైనప్రేమచేయకుంటిని. మరియుఇప్పుడు ప్రేమఅనునది చల్లబడియుండెను– నేను ఎవరితోనైన ఆపేక్షచేయునట్టుల ఎవరికిని అనుమానము రాకుండెను–నాజీవితము పరులసేవచేయుటలోనె గడచిపోయెను, హా. నాజీవితములో ఒకరోజుకూడ సుఖంచకుంటిని ... , ...

[illegible]

అంటరానితనము అంతరింపకున్న హిందూమతము పేరులేకుండ పోతుంది

అంటరానితనము, హిందూమతమను మహా వృక్షమును కూలద్రోయు వేరుపురుగు. యీపురుగును యెంతత్వరగా నశింపజేసిన, అంతమంచిది. యిది మన హిందూమతములో తప్ప యితర మతమునందును కనుపించదు. తోడిసోదరమానవుని కుక్క, పిల్లి మొదలగు జంతువులకన్న హీనముగ జూచుచున్నాము. యిదియెంతయు అన్యాయము. ఈశ్వరసృష్టిలో మానవులెల్లరు సమానులు. ఎక్కువజాతియని పుట్టిన వారిని మాత్రమే దేవుడు పుట్టించినాడుగాని తక్కువజాతివారిని మాత్రము పుట్టించలేదా? అందరము మన పిల్లలము బిడ్డలము. తండ్రి తనచిన్న కొడుకును పెద్దకొడుకు దండించిన ఎట్లుసహించడో, అటులనే హరిజనులయెడ మనము చేయు అన్యాయమును దేవుడెన్నటికి క్షమింపనేరడు. సోదరమానవులయెడ గావించి యీ మహాపరాధమునకు శిక్ష ననుభవించుటకు సిద్ధముగానుండవలెను.

మన హిందూమతమునందుగల యేడుకోట్ల హరిజనులయెడ, ఎక్కువజాతివారు గావించుచున్న ద్రోహముచేతనే మనమతము చీలిపోయి, అన్యమతముల నాశ్రయించుచున్నది. రోజుకు కొన్నివందలు హిందువులు వేరేమతములో కలిసిపోవుచున్నారు. యీమధ్య నాగపూరులో ౧౨౦౦౦ ల హరిజనులును, బెంగాలులో ౩౦౦, తెల్లాంలో ౫౦౦ ను మహమ్మదీయులైనారు. యిట్టివార్తలు పత్రికలందు అనేకము వచ్చుచునేయున్నవి. యీవిధముగ దినదినము క్షీణించుచుండిన, మనహిందూమతమింకెం [illegible] నిలువగలదు. మన మొకరోజు యే [illegible] కలువలసియేవచ్చును.

మందలి మతములన్నిటికంటెను [illegible] సంఖ్యగలదైనను, యీతకం మతమింకొకటిలేదు. అంటను స్వమతస్తులను దూరము చేయుట అంతఃకలహములు తెచ్చుకొని, పర [illegible] కరికి నచపడకపోవుటయూ, దీనికి [illegible]ణము. పూర్వము గుణములు, వృత్తులను బట్టి కులము చేర్పడినదికాని, అంటరానివారు అనునొకజాతిని దేవుడుపుట్టించలేదు వర్ణముల వ్యవస్థ నేడింతమసికి వచ్చినందులకు ప్రతిహిందువుడు కంటతడిపెట్టవలసినది. డబ్బుపుచ్చుకొని కర్మచేయించు బాపనయ్య యెంతో, చెప్పులుకుట్టుకొని జీవించునతడును అంతే యెవరివృత్తియందు వారుసమానులు. స్వతంత్రులు కాని పరతక్కువ పరతక్కువ యను భేదభావము. ఈశ్వరదృష్టిలోనూ, న్యాయమైన మానవదృష్టిలోనూ లేనేలేదు.

పురాణములలోగూడ యీఅంటరానితనము గుపడదు! యిది యెక్కడినుండి వ్యాపించినది. శ్రీకృష్ణుడు విదురునింట విందారగించలేదా? మతంగమహర్షి మాలయేగదా? హరిశ్చంద్రచక్రవర్తి అమ్ముడుపోయి ఊడిగముచేసినది అంటరానివానికేగదా? యిట్లెన్నియో పురాణములందు చూపించవచ్చును.

పుట్టరానివాడు అని దూరము చేయబడిన మనహిందూసోదరుడు. ఏకేశ్వరమతమునకో తురకమతమునకో కలసినపిమ్మట, నమస్కారములుజేసి చేతిలోచేయుకలిపి దగ్గరకూర్చుండబెట్టుకొనినప్పుడు ఆ అంటరానితన మెచ్చటికిపోయినది! మనమతమునందుండి, మనదేవునిగొల్చినపుడు పనికిరానివాడు వేరుమతములో కలిసినంతనే పనికివచ్చినాడా? యిదేటిన్యాయము! ఏడుకోట్ల హరిజనులు మనసునందలి [illegible] మనమతమింకను నిర్వీర్యమై, యితర [illegible] పడిపోవలసివ [illegible] హిందువులు తక్కు [illegible] సహా హిందూ [illegible]

గ్రామ సమాచారములు

యల్లారెడ్డి

ఈగ్రామము నిజాముసాగరునకు సమీపములోనున్నది. నిజాముసాగరు కాలువకూడదీనికి సమీపములోనున్నందున ఈగ్రామప్రజలుకూడ దీనినుండేనీరువాడుచున్నారు. ఇదివరకు బావుల నీరు వాడుటచే గ్రామప్రజలు రోగపీడితులైరి. కాని నిజాముసాగరు నీటివాడుకచే అట్టిరోగములనుండి విముక్తులైరి. ఇక్కడ చెరకుపంట విస్తీర్ణముగా అయినది. కాని గడచినసంవత్సరమునకంటె బెల్లముధరతగ్గినది. రూపాయకు ౧౨ శేర్ల ౧౫ శేర్ల బెల్లము అమ్మకములో యున్నది. దీనినుండి వ్యవసాయదారులకు చాలా నష్టము వాటిల్లినటుల తెలియుచున్నది. బెల్లము చేయుయంత్రములను స్థాపించనంతవరకు చెఱకుపంటనుండి లాభములేదని వ్యవసాయకుల అభిప్రాయము.

ఈగ్రామము తాలూకాకు ప్రధానస్థానము ఇక్కడ ఒక స్కూలుగలదు. దీనిలో ప్రభుత్వోన్నతోద్యోగులను హాల్గానెదరు గడచిన సంవత్సరమునుండి యిక్కడి మహమ్మదీయ సంఘమువారినుండి నొకపాఠశాల యేర్పరుపబడినది. మసీదులో విద్యాశిక్షణ మొసగబడుచున్నది. కాని ప్రభుత్వమునుండి ఉపాధ్యాయుడు ఏర్పడియుండలేదు. గడచిననెలలో విద్యాశాఖ మొహతెమీంగారు ఇక్కడికివచ్చియుండిరి. అప్పుడువీరితో మహమ్మదీయసంఘపువారినుండి ఒక ఉపాధ్యాయుని కోరబడెను. వారు అనుకూలాభిప్రాయము తెల్పినటుల తెలియుచున్నది.

మతము వీడిపోయెదమని బొంబాయి హరిజనవాయకుడు డాక్టరు అంబేడ్కరుగారు ఆందోళనచేయుచున్నాడు యీసమయమున దేశమంతయు ఉడికిపోవుచున్నది ఎంతకాలము ఈఅన్యాయము అక్రమము వారు భరింపగలరు వారికి పౌరుషములేదా? మానాభిమానములు లేవా!

వారితోకూర్చొని భోజనముచేయనక్కరలేదు. వియ్యమొందనవసరములేదు ముట్టుకొనినంతమాత్రమున నేమాయె! యింతకంటె అన్యాయము, అక్రమమింకొకటికలదా? కావున హిందూసోదరులెల్లరు ఏకమై సోదరభావము పెంపొందించుకొని జాగ్రత్తపడి మన అంటరానివారిని దగ్గరకుతీసి,, వారికి సమానగౌరవములొసగి, మనదేవాలయములకురానిచ్చి, అన్నివిషయములలో వారికి సమానత్వమొసగి, వారినుద్ధరింపవలసియున్నది. సముద్రములో చక్కెర కలిపినవిధమున స్వార్థపరులైన బాపనయ్యలవలన బ్రాహ్మణేతరులు అధోగతియందున్న అంటరాని సోదరుల పున్నతికే ధనమును వినియోగించుడు. హిందూమతమునకుపట్టిన అంటరానితనమను పెనుభూతమును భస్మము చేయుడు దేశముపైపు మతముపైపు వక సారిచూచి కర్తవ్యమును గుర్తెరుగుడు. ఈపాపమే మనకొంపచుట్టుకొని మనను యిన్నికష్టముల ననుభవింప జేయుచున్నది. కావున హిందూసోదరులెల్లరు తమ శక్త్యనుసారము యీ అంటరానిపిశాచమును అంతమొందించుట ముఖ్యధర్మమైయున్నది. వారి నీచదశతొలగనిది మనహిందూమతమునకు ముక్తిరాలేదు. అంటరానితనమంతరింపకున్న హిందూమతము పేరులేకుండపోతుంది.

ఇట్లు
ఆకుల రాజయ్యగుప్త

భువనగిరి

ఇదివరలో భువనగిరిరైతులు విద్యాశాఖ వ్యక్తులవారివద్దన మరియు విద్యాశాఖ మంత్రిగారియొద్దను భువనగిరిలో యిప్పుడువున్న మధ్యమిక పాఠశాలను ఉన్నతపాఠశాలగా మార్చగలందుకు విన్నపములు పెట్టుకొనిరి. ఈగ్రామము హైద్రాబాదునకు సమీపములోయున్నది ఇక్కడిప్రజలకుకూడా విద్యయందు మిక్కిలి అభిలాషగలదు పాఠశాలను ఉన్నతస్థితికి తెచ్చుటకు ఆలస్యము జరిగినను విద్యాశాఖ మంత్రిగారినుండి, అధ్యక్షులవారినుండి నావతరగతి విద్యాశిక్షణముకొరకై అనుమతిదయచేసిన విద్యగరపుటకు యిక్కడి మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంసిద్ధులుగానున్నారు.

ఉరుసు

వచ్చేవారంలో ఈగ్రామమున ఉరుసు జరుగబోవుచున్నది, అన్ని ఏర్పాట్లు జరిగినవి. ఈఉరుసులో ప్రతిసంవత్సరము వాడుకగా వ్యాపారమునకై స్థాపింపబడు జూదపు ఆట దుకాణముల విషయము ప్రభుత్వమువారి దృష్టికి రాబడి ఆపివేయగలందులకు మతశాఖవారినుండి నల్లగొండ మండలాధికారిగారికి తెలిపినటుల తెలియుచున్నది, కాబట్టి మండలాధికారిగారును, రక్షకశాఖ మోహతెమీముగారును మరియు ఉరుసుకార్యనిర్వాహక వర్గమువారునుజూదపుఆటల దుకాణములను ఆపివేయించిన భువనగిరిపౌరుల కృతజ్ఞతాభివందనములు.

తాండూరు

ఈగ్రామమున కరువైపుల గ్రామములలో కలరాయున్నటుల తెలియుచున్నది.

వరంగల్లు తాలూకా లికనూజేదారుయగుమౌల్వీ గులాంజిలానీ మమ్మద్ ఖాన్ గారు ఆసఫాబాదునకు పోవుచు ఈగ్రామమునగల ముసాఫరుబంగ్లాలో బసచేసిరి. ఈగ్రామజాగీరుదారుయగు శ్రీయుత విశ్వనాథరావుగారిచే, జాగీరు తహశీల్దారయగు మౌల్వీ గులాం దస్తగీరుఖాన్ గారిచే మరియు గ్రామపురపాలక సంఘసభ్యులచే గ్రామపరిస్థితులను విచారించి తిరిగి సాయంత్రమువరకు ఆసిఫాబాదునకు వెళ్ళిరి. ఈగ్రామములో నొకవైద్యశాల ఏర్పరచబడుటకు ఆసిఫాబాదు మండలాధికారినుండి అనుమతి అయినటుల వినకరి.

ఇక్కడి జనసంఖ్యను బట్టియు, పరిస్థితులను సరించి ఒక వైద్యశాల ఏర్పరచుట ముఖ్యము. ఇక్కడి జాగీరుదారుగారును మరియు పురపాలకసంఘమువారల శ్రద్ధలచే గ్రామపరిశుభ్రత చాలబాగుగాయున్నది.

ఇక్కడి ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయులచే ఒక టెన్నిసుఆటకోర్టు స్థాపించబడి, దినాభివృద్ధిజెందుచున్నది యీ టెన్నిసుకోర్టును ఉద్ధరించినవారు యిక్కడిపాఠశాల ప్రధాన సహోపాధ్యాయులుఅగు శ్రీయుత రామకిషన్ గారు.

మొగిలిగిద్ద

మృగశిరకార్తియందు వర్షములేమాత్రమును కురియలేదు ఆర్ద్రకార్తియందు రెండుమూడు వర్షములుమాత్రమే కురిసినవి ఈవర్షములుపడుటచూచి కర్షకులు విత్తనములవిత్తిరి. మొలకలు మొలిచెను ముఖ్యవర్షములులేవు మొలకలువాడుచూప నారంభించెను. గత ధాతనామసంవత్సరము జ్ఞప్తికివచ్చుచుండెను. కానిభగవదనుగ్రహమువల్ల రెండువర్షములు పడినవి. వరిపైరు వేయుటకు పొలములను బాగుచేయుచున్నారు

ఇప్పటికి రెండుమైళ్ళదూరమున ఎల్కచర్లయను పేరుగల నొకపల్లెగలదు. అచ్చట ౧౯—౨౦ దినములక్రింద నొకనాటిరాత్రి కొందరుదొంగలు ఒకఇంటిద్వారమును బయటినుండి కన్నము వేసిరి కన్నము పూర్తికాకమునుపే ఇంటివారు మేల్కొనుటచే దొంగలు పారిపోయిరి. కన్నమువేయబడినగోడ చావడికిసమీపమున నేకొక జనులువిశేషముగా నడచుచోటయైయున్నది దొంగలు తాముపొంచియుండుటకు కూర్చుండిన స్థలములలో మలినముచేసిపోయిరట.

ఆదొంగలు ఆదేరాత్రి గామేశ్వరమువెళ్లి అచ్చటనున్న ఒకకోమటిని నిర్బంధపెట్టి ఇంటితలాషిచేయగా కొన్ని రూపాయలుమాత్రమే చిక్కినవని వదంతికలదు పోలీసువారు జాడదీయుటకు యత్నము చేయుచున్నారు.

పల్లెటూరి పాఠశాల

నేనుతనుదినా అప్పటప్పుడు పల్లెగ్రామము లనేగుచుండెడివాడిని. నేను పట్నవాసవాణి యగుటంజేసి పల్లెకాపులందరు నేను వచ్చిన పుడెల్ల నన్నుదిలకించి ఎంతో గౌరవముండె డివారు. నాకువారియందభ్యాసము లవు చూచినా లా ఆశ్చర్యముగల్గుచుగాక వీరిఅంధకారత్వము నకు మిగులచింతించేవాడిని యింతెన కారణము వారివిద్యావిహీనతయని భావించుకొనేవాడిని గ్రామంలోకి నేవచ్చినపుడు క్రొత్తమనుష్యులువచ్చి నవారికెక్కాశ్చర్యమే దొరకదు. అనేక తెంతోయిమ్ము యిదిగాకను వారిలోనుండి యింకొక మనోభ్యా సము. వారిలో సంఘీభావము లేకుండుట అనూ యత. గర్వము వారి నోవరోమమునకు ప్రాకిపోయినది గ్రామములో ఒకరొకరికి స రిపడక ప్రతివారు తమనేమ హెచ్చుగనెంచుకొను యుండి యొకరికొకరు సొమ్ముచుకొనుచుండెడివారు. పైగాయేది చెప్పితే వారికి హితబోధలుజెప్పిన వారికి విసుగుపుట్టు వీరి చరి త్రములపదిలకించుచు,నీ కునీ భ్యాసముల నెల్లు మాన్పవలయునని బాగుగా ఆలోచించేవాడిని. దీనినిగూర్చి కొన్నిదివసములు బాగా ఆలోచిం చి పల్లెటూరిపాఠశాల యనశీర్షికతో యిప్పుడు పుడు పత్రికాముఖమున కొన్ని హితవచనము ల పాఠమును ప్రకటించిన కొంతవరకు పల్లెటూరి అంధకారత్వము తొలగునని నొక్కి పద్ధతి ఏర్పాటుజేసుకొంటిని కావున యిటనుండి వారికొక పాఠశాలబోధించెద. దయచేసి తమవా ల జీవితమును వృద్ధిచేసుకొనదలచిన అభిలాషగల గ్రామరైతులు నాపద్ధతిని పాటించవలెను.

౧ ప్రప్రథమమున మీరు చేయవలసినపని సం ఘీభావము అనగా గ్రామములోనొక విజ్ఞానసం ఘము ఏర్పాటుకావలయును. ఎవ్వరైన సంఘము తరఫున తమలోపాలోపములకై ఆలోచనజరిపి తమతప్పులను సవరించుకొనుట.

౨. విజ్ఞానవ్యాప్తికై గ్రామములోనొక పఠ నాగారము అనగా గ్రంథాలయము స్థాపించు ట. చందాలమూలమున కొన్ని వార్తాపత్రికలు, గ్రంథములు తెప్పించి తమ విరామకాలమున ప ఠించుట. యప్పుడప్పుడు సభలుఏర్పాటుజేసి జ్ఞాన మునకుపకరించు ఉపన్యాసము లిచ్చుటకు ఆలవ డుట.

౩. పరోపకారము, దయ, సోదరవాత్సల్య ము, గ్రామాభిమానము వీటిని ముఖ్యముగా పా టించవలయును.

౪. కొన్నిగ్రామముల పట్వారి, మాలి.కో త్వాలి వీరలుఏకమై గ్రామరైతువృద్ధికి సదు పాయములను గల్పించుటకుమారుగా రైతు నేవి ధముగా ధ్వంసమగునో అని యుక్తులు పన్నుచుం డుట వారికలవాటైపోయినది. దీనిమూల మునచే చాలావరకు రైతు జనము దరిద్రదేవత కాహుతియై లేనిపోనికలహముల కలవాటుప డి, మోసకట్టారాలో తమసొమ్మును వ్యయముపెట్టు కొని నానాచిక్కులపాలగుచున్నారు. దీనికి కారణము ఐకమత్యములేక విద్యావిహీనతయే ప్రబలకారణము, పై పటేలు పట్వారిలు కూడా అంతగా విద్యావంతులు గాకున్నను ఐకమత్య మును సంఘీభావమునలవరచుకొనినట్లు రైతును ఆటలాడించుచున్నారు. కావున విద్య తోగూడా కొన్ని సంఘీభావము ముఖ్యము.

ఇంతలోనే ఇచ్చటి మాధ్యమిక పాఠశా లయందలి ప్రధానోపాధ్యాయులుగానున్న మౌల్వీ మహమ్మదు జాఫరుగారు ఒకసంవ త్సరముండి కాలునొప్పిచే హైద్రాబాద యందు బాధపడుచు ౧౬ షహరేవరునాడు మ రణించిరి వారు అతిప్రేమతో సర్వులకు మిత్రు లు. పార్శీ, ఉర్దూలందు ఘంటిపెట్టిన వసిన వారు.

వారి మరణవార్త విని ఇచ్చటి బడియందలి ఉపాధ్యాయులును, బాలురును, పనివారుకు సమావేశమై వారికి శాశ్వతస్వర్గ సుఖమునొసంగుటకు భగవంతుని వేడుకొనిరి. చిన్న పిల్లలకు సెలవుపుట్టిన్నాలు పంచబడెను

నల్లగొండజిల్లా ఆంధ్రజనసంఘము

ఆంధ్రోద్యమప్రచారము

దత్తప్పగూడెం.

ఈగ్రామమచిరత్రమునకొక సమగ్రంతెల్యలేదు భువనగిరితాలూకా, నల్లగొండజిల్లా, అప్పటి బోలుటపల్లిఖానా నవాబునజా మెహదీఖాన్ జాగీర్దారు గారి ఇలాకానుచెందియున్నది ఇం చుమించు (౨౦౦) గృహములు (౨౦౦౦) జన సంఖ్యగల్గి మంచినీటి వసతి సంపాదయున్నది

వారశాల

తెనుగు, ఉర్దు నేర్పగలిగిన మహమ్మదీయో పాధ్యాయులుగల ప్రాథమిక పాఠశాల గ్రామ స్థులచే ౧౦ రూప్యములవేతనముపై నున్నది (౨౦) బాలురు, బాలికల కలరు బీదలైన ఇతరులకు హరిజన బాలురనుకూడా పాఠశాలకొచ్చునట్లు ప్రచారమొనర్పబడినది ఇంకొక ౫ రూపాయిలు నెలకేర్పరచిన ఎంద రిబాలురకైనా విద్యగరపగలనని పంతులు చా శాంతముగా చెప్పినారు ఈయూరనే భాషా భిమానులు, తెనుగుద్రవ్యసహాయ మొనర్పగలవా రుండియున్నారు.

చేతిపనులు

కవారుండలు, ఇనుపతాళములు మంచిగా చేయువారున్నారు.

యువకులు

ఈగ్రామమునను శ్రీ.మ. రా.॥శ్రీ అక్కినేపల్లి వెంకటేశ్వరరావుగారు దేశముఖులు వీరు శా శ్వత సభ్యులుగాచేరి ఈసంవత్సరం చందానిచ్చి నారు. రయ్యతుపత్రిక వీరికివచ్చుచున్నది. వైశ్య సోదరులు, రెడ్డియువకులు, వెంకటరెడ్డికేంద్రప్ర చురములనుకొనుచు గోలకొండపత్రికను తెప్పిం చుకోగలమని వాగ్దానమొనర్చినారు.

గురు వైద్యులు

౩ హిందువులు, ౨ మహమ్మదీయులు వై ద్యులు ఈగ్రామమునకు వచ్చుచుందురు.

వెట్టిచాకిరి

యథావిధిగలోపము లేదు క్షౌరకులు, రజకు లు, హరిజనులు బీదలుగాటమున పైబాధనుం డి తప్పించుకోజాలకున్నారు.

పారిశుద్ధ్యము

ఈగ్రామమున కరణం పెదనారసింహారెడ్డి గారు సంపన్నగృహస్థులుంటను (అంజమణ) లేనిలోటులేదు. భాషాజ్ఞానశూన్యముగానున్నవి. శాశ్వతసభ్యులను కాగలననిమాత్రము వాగ్దా నము చేసినారు ఇదేభాగ్యం.

ప్రబోధము

రాజ్యభక్తి, ఐకమత్యము, పత్రికాప్రబోధము శ్రీచర్ల రామారెడ్డి గిర్దావరుగారి అధ్యక్షత చేత గ్రం థాలయములవల్ల గల్గులాభములను గురించి బో ధించనైనది.

* * *

రఘునాధపురము

ఈగ్రామము మహారాజా సర్ కిషన్ ప్రసా దుగారి ఇలాకాకు చెందియున్నది. ఇంచుమిం చు గృహసంఖ్య ౨౦౦ జనసంఖ్య దాదాపు ౩౦౧౦ ఉండును. ఇచటికొక పద్మశాలీయువకు నతమంత్రణమున వెళ్లనైనది

ప్రబోధము

గ్రంథాలయము, పత్రికాపఠనము రాజభ క్తి ఐకమత్యము, మానవధర్మ, విద్య, ఆరోగ్య ము మొదలగువిషయములపై ఒకరోజు ఉపన్యాస రూపముగను, ఒకరోజు హరికథారూపమునను బోధించనైనది.

యువకులు

ఇచటి యువకమండలి ప్రశంసాపాత్రమై నది దేశసేవయందు, భాషాభిమానము నందు తుత్సాహులైయున్నారు. వీరికితోడు గ్రామ ప్రజాప్రముఖులు గ్రంథాలయస్థాపనము గ్రా మపారిశుద్ధ్య మొనర్చుట, పత్రికలను తెప్పించు కొనుటకు చందాలేర్పరచుటయున్నగు మహాకా ర్యములు చేయుటకు వాగ్దానములు చేయబడినవి "శ్రేయాంసి - బహువిఘ్నాని" ౭వ షహరేవర్ తేదీన (౨౦) సంవత్సరముల గొండ్లయువకు డు కలరాబాధచే మరణించుటమున సభ్యులు గాగలవారు సంఘముద్రిగల రిజిష్టరీకోరుటము న ౧౦ షహరేవరు నల్లగొండకు రావలసి వచ్చినది

గాలిపల్లి

కాలస్థితి

(స్వకీయవిలేఖరి) ౨౨-౧౦-౪౫.

౧౭-౧౦-౪౫న నాడు సాయంత్రము సు మారు ౬గంటలకువర్షము ప్రారంభించి మరునా డుపగలెల్లయు రాత్రియంతయు౧౯-౧౦-౪౫ న. నాటి ప్రాతఃకాలము వఱకును సుమారు ౩౬ గంటలసేపు ఎడతెగని పెద్దవర్షముకురిసెను. ౧౫ దినములవరకు నీళ్లు వచ్చుచుండెను గాని నిండని మాయూరిచెఱువు ఒక్కదినమేనిండెను. ఈ యూరిపాలి మెరలో నేయున్న నదిముందెప్పుడు ను కనివిని యెఱుగనంతగా నుప్పొంగెను. మూసానదియుప్పొంగి హైద్రాబాదునగరమున కు నష్టము గలిగించిన వర్షముతో సమానమైనది గానుండెనని యనుచున్నారు. దీనివలనకలిగిన ఫలితమేమనగా పునాసచేలకు చాలనష్టము వా టిల్లినది ఇంక ముందువర్షములస్థితి యెట్లుండు నోయేమో

రైతులు ఎడ్లులనమ్ముకొని కూలికై పోవుట

ఈగ్రామములోను ప్రక్కననేయున్న జ వారిపేట గ్రామములోనుకలిసి సుమారుఇరువది మందిరైతులు తమ యెడ్లులనమ్ముకొని భూమిశి స్తు చెల్లించి. భార్యాబిడ్డల పస్తుబాధనుతీర్చి జీవించుటకువేరు ఉపాయము లేక తమ భూములను ఇతరులకొప్పగించి కూలినాలి చేసు కొనుటకు బొంబాయిప్రాంతమునకేగిరి. దేశము నావరించియున్న ఆర్థికమస్థితితోడు ఈతాలూ కాలో భూములయొక్క భారాలు (పన్నులు) అపరిమితముగానుండుటచే నీతాలూకాస్థితి రా ష్ట్రములోని సామాన్యస్థితికంటెను మరింతచెడ్డ ది.

---

౫. పల్లెటూరిలో చాలావరకు ఆరోగ్యము దనేమో తెలియదు. ఆరోగ్యమునకు ముఖ్యసా ధన సాయంసమయమున చల్లగాలిని విహరిం చుట. కావునరైతు తమ విరామకాలమున సా యంత్రము ౧ గంటసేపు విహారమునకై వెడలగా పా టించుటముఖ్యము యింకా తక్కిన విషయము లకు రాబోవుపత్రికకై వీక్షించవలెను.

ఎస్. ఆర్. శర్మ.

తిరుమలగిరి

శ్రీలేకుండ అమ్మవారిపండుగ జయప్రదముగా జరుగుట

తిరుమలగిరిబజారు మరియు గ్రామమునందు శ్రీ మహంకాళి దేవాలయముయెదుట ప్రతిసంవత్సరము బలులతో జరుగు పండుగ పోయినసంవత్సరము, యీసంవత్సరము సాత్వికముగా అహింసాత్మకపూజ జయప్రదముగా జరిగినది. మేకపొట్టేళ్ళ బదులు అన్నములో కలిపి, పూసుమట్టు త్రిప్పబడు బలిగంపబడులు, గుమ్మడికాయ పగులగొట్టి అన్నములో కలిపి, పూసుచుట్టు బలిగంప త్రిప్పబడినది దున్నపోతులకు బదులు గావుపట్టు బానిచే ప్రాణములతో కొరికించబడు మేకలకు బదులు గుమ్మడికాయలే యివ్వబడినవి. హోమము కొల్పబడినది.

సుమారు పదిసంవత్సరములనుంచి యిచ్చటి ఆర్యసమాజవజవనాయకులైన శ్రీయుత మంచికంటి వీరయ్యగుప్తగారు వారి సహచరులతోగూడా ఆర్యసమాజీయులను, జీవరక్షా ప్రచారక సంఘమువారిని పిలిపించి ఉపన్యాసము లిప్పించి, పాటలు పాడించి ప్రచారముచేయించి, తాముకూడా అహింసాతత్వమును బోధించుచు దేవాలయమనేమి, అచటయేమిజరుగవలె, యితర మతములవారు వారి మందిరములయెదుట యిటుల చేయుచున్నారా? అను మొదలగు విషయములను చెప్పుచూ యేయేటకు బలుల క్రమేణ తగ్గింపజేయుచువచ్చిరి కృషియే యీ సాత్విక పూజకు మూలము. వీరి సత్సంకల్పమునకు తోడు జైనగురువుల ప్రోత్సాహముతో, మారువాడిసంఘమువారి పట్టుదలతో, పోయినసంవత్సరము జీవహింస పూర్తిగా మాన్పించబడినవి. యీసంవత్సరముకూడా అటుల నేశాంతము గ జరిగినది పండుగ చాకు—దార్లందరికి (అనగా గొఱ్ఱెలనుగొట్టువారు, మోయువారు, గావుపట్టువారు, బలిగంపమోయువారు, ఘట్టమునిల్పువారు) చెప్పి వారిచాక్కలు వారికొసంగారును దీనజంతువులయందు దయనుంచినారు. వారి త్యాగమంతయు నెగినది. స్థానిక అధికారుల తోడ్పాటు లభించినది. వారు వందనీయులు.

దేవాలయము యెదుట జరుగు జంతుబలి వేదవిరుద్ధము, నీతివిరుద్ధము. యిది వామమార్గుల శంకరప్రోక్త నడచు నొక మతమువారు. వీరి ఆచారములు నీతివిరుద్ధములు. స్త్రీపురుషు లిద్దరు దిగంబరులకేవి, వారి మానములను పూజించుచు, కాత్రులందుతప్ప త్రాగి, వావివరుసలు లేక సంభోగము చేయువారు) కాలమువచ్చినది; కాని, శాస్త్రసమ్మతముకాదు. యిట్టివారి ఆచారములను పట్టుకొని మనవారు గ్రుడ్డిగా ఆచరించడము, హిందూ మతధర్మమునకు కేవలము విరుద్ధము, అనుమానము. ప్రపంచమంతయు నాగరికతను పొందుచున్న యీ కాలమున, దుష్టమైన బహిరంగబలులు పవిత్రమైన గుళ్లనుండి జరుగడము హిందూ మతమునకు లజ్జాకరము.

దేనికి బలులే ప్రీతికరములనియు, బలి యొసంగకున్న ఆమె ఆగ్రహముచెంది, ప్లేగు, కలరా, మశూచికము మొదలగువ్యాధులను కల్పించి, మనుష్యులను నాశనము చేయునని హింసాపరుల అభిప్రాయము. విద్య లేకపోవడము, స్వార్థము, మూఢనమ్మకములే వీరి దుర్దేశ్యమునకు కారణములు. ప్రస్తుతకాలమున విద్య యెంత ఆవశ్యకమో దీనినిబట్టి తెలుసుకొనవచ్చును.

దేవి, లోకమాత, అనగా ప్రపంచమునకు తల్లి. జీవులెల్లరు ఆమెకుబిడ్డలు ఎంత దుర్మార్గురాలైన తల్లియైనను తనబిడ్డను తినగోరునా? మనకు విద్యలేక, ఏపాప మెరుగని జంతువులను తీసుకెళ్లి ఆమెయెదుట కోయుచు, ఆమెను అపనిందపాలు చేయుచున్నాము. కాని ఆమె యెవరి నైనను [illegible] కోరినదా? ఆమె తినదు [illegible] కొట్టుకొందరు, పశువులను, [illegible] ఆమె ఆకలితీర్చుటకు మన మెంత [illegible] రోగము గాని, ఆపదగాని [illegible] మనుగడ, ఆపదనుండితో [illegible] కాని, కోళ్లను గావి బలియిచ్చి దమని ప్రోక్షేదము మన ప్రొక్కుల కొసపడటానికి ఆమె లంచగొండియా! బలియొసంగిన వ్యాధికుదుర్చును లేకున్న కుదుర్చదా? యిది యెంతమును అర్థములేనిమాట. మీ మంచికొరకు నోరులేని పశువులను చంపివేయుదురే మీకేమైన న్యాయమున్నదా? యీ అన్యాయమును నిజముగా, జగజ్జనని, మిమ్ములను కష్టములపాలుకేయకమానదు, గనుక అమ్మవారి యెదుట జేయు అన్యాయమైన హింసను మానివేయుడు. "అహింసాపరమోధర్మః" అను నీతిని నెర్పుకొని సన్మార్గులై, దీన జంతువులను కాపాడుడు. అప్పుడు జగజ్జనని మీకు మంచివ్యాదయామొసగి సకలసౌఖ్యము లొసగి రక్షించును.

అకుల రాజయ్యగుప్త.

స్థానికవార్తలు

రెసిడెంటుగారి అజంటాప్రయాణమునకు వేయిరూపాయలు

ఆనరబుల్ రెసిడెంటుబహద్దురుగారు ఎల్లోరకు అజంటాప్రయాణార్థమై రు ౫౦౦ హాలీలు, రు ౫౦౦ ఉర్కర్చులు మంజూరీఅయినట్లు తెలియుచున్నది.

భవనము చమన్‌గామారుట

అబిదుషాపునకు ప్రక్కగా యిదివరకు స్టేటు లైబ్రరీవున్న భవనమును పడగొట్టివేసిఒక చమన్ ఏర్పాటు చేయగలరనియు, ప్రజలకనుకూలముగా ఉండునట్లు నొకతంతివార్తా (టెలిఫోను) స్థాపింపనున్నారని తెలియుచున్నది.

మతశాఖవారి ప్రకటన

వాయిద్యములపై నిర్బంధనము

మతశాఖవారు ఈదిగువప్రకారము ప్రకటన గావించిరి:-

"మసీదునకు సమీపములో గ్రామఫోనులు, రేడియో మొదలగు వాయిద్యములు సాగించుచే ప్రార్థనకు భంగముగానున్నటుల చాలామంది ప్రజలనుండి ప్రత్యేకముగా మాకు తెలియుటయేగాక వార్తాపత్రికల మూలమునకూడా హెచ్చరించిరి. మతశాఖ కార్యదర్శి కార్యాలయమునుండి ౧౩౪౩ ఫసలీలో ఈదిగువప్రకారము నిబంధనలేర్పడియుండెను. అట్టి నిబంధనలలోని మూడవదఫాలో ఈవిధముగాయున్నది,"

"మసీదునకు నాల్గువైపులలో ఏవైపునను ౪౦ అడుగులదూరమునవున్నయెడల ఇద్దియును గాక సూర్యోదయమునకు ఒకగంటకు మొదలు. మధ్యాహ్నము ౧ గం. ౩౦ ని.లనుండి ౨ గం. ౩౦ ని.లవరకు, ౫గం నుండి ౫ గం. ౩౦ ని లవరకు, సూర్యాస్తమయముతర్వాత ఒకగంటవరకు మరియు ౯ గం. ౯ గంటలవరకు ఏవిధమైన వాయిద్యమెనను వాయించ కూడదు యీ నిబంధనలు మసీదునకు ౪౧ అడుగులలోపలవున్న యిండ్లకును, హోటలులకును కలవు."

కాబట్టి పైవేళలలో తప్పమిగతసమయందు ప్రతివారును రేడియో మొదలగు వాయిద్యములు వాడుకొనవచ్చును. ఈనిబంధనకు తేనీటిహోటళ్లు ఇండ్లును బద్ధములు

నగరోద్యానవనములో స్నానశాలలు

నగరోద్యానవనములో స్నానశాలలు కట్టించుటకు ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది.

రాకపోకలు

మొఅజంజాగారు

వాలాషాన్ నవాబు మొఅజంజా బహద్దురుగారు సెలవుపై ఇంగ్లాండుకు వెళ్లినందున వారిస్థానములో నవాబు షహీమయారుజంగు బహద్దురుగారు తాత్కాలికముగా పనిచేయుచున్నారు.

మద్రాసు మేయరుగారు మద్రాసుకు వెళ్లుట

మద్రాసు మేయరుగారగు మౌల్వీఅబ్దుల్ హమీదుఖాన్ గారు నగరమునకువిచ్చేసి ౫ రోజులుయుండిరి ౨౮ షహారేవరు ౧౩౪౫ ఫ. సాయంత్రము బండిలో నాంపల్లిస్టేషనునుండి మద్రాసుకు వెళ్లిరి. వీరిని సాగనంపుటకు భూమ్యాదాయశాఖ సహాయకార్యదర్శియగు మౌల్వీబదుర్దీన్ హెచ్.సి.ఎస్ గారును మరియు డాక్టరు లతీఫుసయ్యదు మొదలగువారలు స్టేషనుకువచ్చిరి.

భారతదేశ వాణిజ్యపారిశ్రామిక మంత్రియగు ఆనరబుల్ చౌధరి సర్ మహమ్మదు జఫరుల్లాఖాన్ గారు తమస్నేహితులతో కలియుటకు సికింద్రాబాదునుండి హైద్రాబాదుకువిచ్చేసి నిజాంప్రభువుగారితోను, అక్బరు హైదరీ మొదలగు ప్రముఖులకలసి వారలఆజ్ఞల బడసి బేగంపేటస్టేషనునుండి బొంబాయివెళ్లిరి.

ఆనరబుల్ రెసిడెంటుగారు కొలదికాలములోనే ఏజంటావరియు ఎల్లోరవెళ్లనున్నారని తెలియుచున్నది.

ఎఫ్. సి. ఎడ్వర్డ్సుగారి మరణము

అడవిశాఖ మదద్గారుయగు, ఉపకారవేతనముచే విరమించిన ఎఫ్ సి ఎడ్వర్డ్సుగారు ౨౧ షహారేవరు ౧౩౪౫ఫ. రోజు మరణించిరి. దుఃఖచిహ్నముగా ఆరోజు శాఖకు సంబంధించిన నగరములోని కచేరీలకు సగము రోజు శాతీలు యివ్వబడెను

నూరుఖాన్ బజారు నూరుల్ అమరుగా మారుట

హైద్రాబాదు వీధులలో నొకటగు నూరుఖాన్ బజారు అనువీధిపేరు మార్చి నూరుల్ అమరుబజారు అను పేరిడినట్లు ప్రకటించినటుల తెలియుచున్నది.

విద్యుచ్ఛక్తిచే మరణము

హైద్రాబాదు ౨౮ షహారేవరు;

పరిఫుఖాను సదరుఖజాన కప్పును ఒకకూలివాడు కప్పుచుండగా ఎలక్ట్రిక్ తీగతగిలి వెంటనేమరణించెను. యీకూలివానిని అపాయమునుండి తప్పించు ఉద్దేశ్యముతో మరియొక కూలివాడుపోయి అతనుకూడ ఎలక్ట్రికువలన స్మృతితప్పి పడిపోయెను. ఇతనిని నజంజమీయతు అధ్యక్షులగు నవాబు మంజూరుయార్జంగు బహద్దరు తమ స్వంతమోటారుపైన దవాఖానకు చేర్చి బహు శ్రద్ధతో డాక్టరుగారివెంటతిరుగుచు రెండవకూలివానికి స్మృతివచ్చునంతవరకు దవాఖానాలో యుండిరి. కూలివాడు మంచిస్థితికి వచ్చినటుల తెలియుచున్నది.

నగరరక్షకశాఖ ఉపాధ్యక్షులగు హ్యూబర్టు గాఫ్ గారు ౪ మాసములసెలవుపై ఒకనెలక్రితము ఇంగ్లాండు వెళ్లియుండిరి. వీరికిబదులు జిల్లారక్షకశాఖ మదద్గారు మొహెతెమీంగారగు మౌల్విగులాం అఫ్జల్ గారిని తాత్కాలికముగ నియమించిరి.

భారతదేశ వాణిజ్య, పారిశ్రామిక మంత్రిగారి రాక

హరిజనుల, అరబుల మరియు ఆఫ్ఘనిస్థానుల సన్మాన పత్రములు

భారతదేశ వాణిజ్య, పారిశ్రామిక మంత్రియగు ఆనరబుల్ చౌధరీ సర్ మహమ్మదు జఫరుల్లాఖాన్ గారు ౹౨-వ షహరేవరు ౧౩౪౫ ఫ రోజు ప్రత్యేక రైలు (సెలూను)లో హైదరాబాదునకు విచ్చేసిరి. ఆర్థికమంత్రియగు న్లాయరు మొదలగువారలు స్టేషనులో ఆహ్వానించిరి. చౌదరీ గారివెంట కార్యనిర్వాహకసభ్యులు కొద్దిగా యుండెను. చౌధరీగారు బొంబాయి పోవుచున్నారని తెలియుచున్నది. స్టేషనులో సదరు అంజుమన్ తహాఫుజ్ హుకూఖుల్ అరబు వారలు దిగవలసినదని సన్మానపత్రమును అందించిరి. నిజాం రాజ్యములో సుమారు ౨౫వేల అరబు జనసంఖ్య కలదు. మన్నీల ప్రభువుగారు తమ సైన్యములందు చూచుచు మిక్కిలి ప్రేమాదరముతో మమ్ముల పోషించుచున్నారు. కాని, మా సంఘము యొక్క ఏర్పాట్లు మంచిపరిస్థితులలో లేనందున మాకు చాలా అన్యాయస్థితిలోనికి వచ్చినది. అరబుల రాజ్యములలోనున్న "మక్కా" అను గొప్ప వ్యాపారస్థలమును జ్ఞప్తికి తెచ్చుచు, మీరు వైస్రాయిగారి కౌన్సిలు మెంబరుగానుండి "మక్కా" యను ఓడరేవుయొక్క వ్యాపారమును వృద్ధిచేయుటకు సాధ్యమైనంతవరకు సహాయము చేయుదురని విశ్వసించుచున్నాము. దీనిపై మంత్రిగారు మీరు వెల్లడించినయుల నేను నేనువేరుగా విమర్శించి చెప్పజాలను "మక్కా-మదీనా" దేవళ యువారు మరియు వాధువు" ఖాదిముల్హరమైన పదిక్షేత్రము అను బిరుదము పొందినటువంటి వారు మీ రాజుగా నుండ మీ అదృష్టమునకు సాంతోషమునకు మితిలేదు మీరాజు రైతులకష్టసుఖముల తనివిగానే ఎంచువాడు ఈరోజుం ప్రతిజ్ఞత వారిసన్నిధిలోనికి తెచ్చుచున్నవి. హరిజనులకూడా మేల్గొనివారు, మీరు అంతేమున నాతో సూచనగా చెప్పిన "ముక్కాగురించి" నా మంత్రివిధిలో చేర్చనయెడల అప్పుడు నేను ఏకదృష్టితో న్యాయముగా పరిశీలించెదను"

తర్వాత ఆఫ్ఘనులసంఘమువారు కూడ నొక వినతిపత్రమును పెట్టుకొనిరి సారాంశమిది:- "ఈరాజ్యములో మారుమారు ౭వేలజనసంఖ్య గలదు. ౫౦సంవత్సరములనుండి అసిఫ్‌జాహీ పాలకులచే ఆఫ్ఘనుల రాకపోకల విషయములో కొన్ని నిర్బంధములు ఏర్పరుపబడి యుండెను. కాని యిప్పుడు ఆ నిర్బంధములు త్రోసివేయగలందుకు ప్రభుత్వసంఘసభ్యులు ఆమోదించుచున్నారు ఈవాక్యమీకు అప్పగించదలచినను మున్నాము" దీనికి ప్రత్యుత్తరముగా మంత్రిగారు. "మీలో నెల్లప్పుడును స్వదేశమును దానికి ప్రాధాన్యమిచ్చు స్వస్థలమొకటి కలదు, మీరు దేనినుండి మీకలమునకు కలకమును తెచ్చుకొనుచున్నారో అట్టికళంకము నెరిగి ఆ కళంకము తొలిసివేసకొనుట మీకు సౌఖ్యదాయకము వృద్ధినిచ్చునది ఇదివరకున్నట్టి నిర్బంధనలు త్రోసివేయ దలచినందునకు విని మిక్కిలి సంతసించితిని"

ఓక్లానా బాగులో విందు

౹౩-వ షహరేవరు సర్ అక్బరు హైదరీ నిజాం హైదరాబాదు అల్లావుద్దీన్ బిల్డింగులో సాయంత్రము ఖాన్ బహద్దుర్ రుక్నుద్దీన్ గారి వైపునుండి మంత్రిగారికి విందొనసనర్పాటు చేయబడెను. సుమారు ౧౫౦-౨౦౦ లకు నవాబు అక్బరు యార్ జంగు బహద్దరుతో చౌధరీగారు దయచేసిరి. అక్బరుయార్‌జంగు బహద్దురుగారు విందునకు హాజరయిన సభ్యుల పరిచయపరచిరి. ఖాన్ బహద్దురు అల్లావుద్దీను గారు వచ్చువారల ఆదరించి ఆసనము అలంకరింప చేసిరి. విందులో పాల్గొనినవారిలో ముఖ్యులు.—ఆనరబుల్ రసిదెంటు బహద్దురు, రైట్ ఆనరబుల్ సర్ అక్బరు హైదరీ నవాబు బహద్దురు, నవాబు సర్ అమీన్ జంగు బహద్దుర, నవాబు షోకత్ జంగు బహద్దరు, నవాబు మిర్జాయార్ జంగు బహద్దురు, నవాబు నాజరుయార్‌జంగు బహద్దరు. నవాబు మసాహిబు యార్‌జంగు బహద్దరు నవాబు రహ్మాన్‌యార్‌జంగు బహద్దురు నవాబు నాజీయార్‌జంగు బహద్దుర రాజాబహద్దుర కే వెంకటేశ్వరరావ్, మిస్టర్ గ్రిఫిన్, నవాబుసదరుయార్‌జంగు బహద్దుర నవాబు నిజామత్‌యార్‌జంగు బహద్దురు. మిస్టరు తంపర్లను, నవాబు హైదరుయార్ జంగు బహద్దుర, మున్షీ మేయరు మౌల్వీ అబ్దుల్ హమీదుఖాను మౌల్వీ సయ్యదు అహమదు మొయినుద్దీను మోతీలాల్. శ్రీయుత వాసుదేవరావు, శ్రీయుత జి రఘునాథమల్ బేంకరు, సేఠ్ పన్నాలాలు, రాజా బహద్దుర వేంకటరామారెడ్డి మరియు దివాను బహద్దుర ఆరవముద్దు అయ్యంగారు కలరు.

అఖరున మంత్రిగారికి పూలహారములవేసిరి. ముప్పుకాబోవు సమయమున సర్ అక్బరు హైదరీ రాజాబహద్దురు మొదలగు గౌరవనీయులు వున్నప్పుడే బి ఎస్ వేంకటరావుగారు హరిజనుల వైపునుండి మంత్రిగారికొక వినతిపత్రము నందించిరి. దానిలోని విషయమిది

అయ్యా? "నీచజాతియను వ్యవహరింపబడుచున్న హరిజనుల వైపునుండి మీకు వినతిపత్రిక పెట్టుకొను సమయముతో మీదర్శనభాగ్యము లభించినది. ఇప్పటి మీదర్శనముచే నాకు మా డిప్రెస్డ్ ఆరు డా అంబేద్కరుగారు గుంటూరు జిల్లాసభలో చేసిన హరిజనవృద్ధిసూచనలను మీరు బలపరచుటయు, డా అంబేద్కరుగారకు మాకు కృతజ్ఞతాభివందనములు సమర్పించుటయు. యిదియును గాక మీరు వైస్రాయిగారి కౌన్సిలులో సభ్యులుగను యితరవేళలయందును, హరిజనుల వృద్ధి గురించి మీలోనర్పవక్పషి ఒక్కసారిగా జ్ఞప్తికివచ్చి, యికముందుకూడ ఈఅనురాగము శాశ్వతముగా హరిజనసదస్సుపై యుండునని నమ్మినాను" దీనికి ప్రత్యుత్తరముగా మంత్రిగారు ఈప్రకారము వ్రాసిచ్చిరి.

వినతిపత్రము ద్వారా మీరు ఏసహాయ్యము కోరిరో అట్టిసహాయ్యము నాయందేకాక మొత్తము మహమ్మదీయులనుండికూడా ఒదయగలరు, హరిజననాయకుల స్నేహముచే నాకు చాలాసంతోషము లభించినది. డా॥ అంబేద్కరుగారు హరిజనుల విషయమై కల్పవృక్షము. మీవంటి ప్రముఖుల యత్నము యిదేవిధముగా కొనిసాగించుచుండిన ఏవిధమునైనవిూహక్కులు మీకుబడయగలరు. హక్కులవిషయమై పూరంతగా ప్రాణము తెగించి కృషిచేచేయవలసిన అగత్యంలేదు మీరు కూడా మనుష్యజాతిలో చేందినవారలు కనుక మీకుకూడా అన్నివిధముల హక్కులుదొరకుట విధి మీహక్కులు తిరిగి మీకుఒసంగుటకు కాలమువచ్చినదని నిరాటంకముగా తెలంపవచ్చును.

మంగళవారము జాగీరులలో నాలుగణాలుమాఫీ

మంగళవారము జాగీరులలో గడచినసంవత్సరముకూడా రూపాయి ౧కిని ౦-౪-౦ చొప్పున మాఫీయిచ్చినటుల తెలియుచున్నది.

ఆర్యసమాజ వ్యాఖ్యానము

సుల్తానుబజారు ఆర్యసమాజ మందిరమున ౩ ఆగస్టునుండి ౧౦ ఆగస్టు ౧౯౩౬ వరకు ప్రతిరోజు సాయంత్రం౫॥ గంటలనుండి ౭గం. వరకు వేదసప్తమ జరుపబడుననియు, యిందు ఆర్యసమాజపండితులచే వ్యాఖ్యానము మరియు వైదికకథలు జరుపబడును. యెల్లరు హాజరాన వచ్చును.

మున్సఫీన్యాయస్థానము తీసివేయుట

నవాబు ఫఖురుల్ములుకు బహద్దురుగారి యిస్టేటులో బనోలా అను గ్రామములో (మున్సఫీ) ప్రధానన్యాయస్థానము తీసివేసి దీనిక్రిందిమొత్తము గ్రామములను మాటుపల్లిలోనున్న న్యాయస్థానములో చేర్చుటకు అనుమతిఅయినటుల తెలియుచున్నది.

సూబేదారుగారి రాక

నిజామాబాదు: ౨౦షహరేవరు.

ఈవారములో వరంగల్లుసూబేదారుగారు పరిశీలనకొరకై ఈగ్రామము రాబడిరి యిక్కడినుండి ఆర్మూరు దయచేసినారు. వీరివెంట కరీంనగరము మండలాధికారియగు మౌల్వీ షేఖుయావరుఅలీఖాన్ గారు, ఆసిఫాబాదు మండలాధికారియగు శ్రీయుత రాజా రఘునాథ్ గారు, నిజామాబాదు మండలాధికారియగు మౌల్వీ ఖాజీజైనుల్లాబ్దీన్ గారు యుండిరి. ఆర్మూరులో మూడు దినముల వరకు మకాము చేసియుండిరి.

వెండి వస్తువుల వలన పిల్లవాని ప్రాణము గోల్పోవుట

గుల్బర్గా జిల్లాలో చేరిన యాదగిరి తాలూకాకు సమీపమున ఒకగ్రామములో ఒకచిన్న పిల్లవానిశరీరముపై రు౧౫-౨౦ల వెలగల వెండి వస్తువులువుండెను. ఆవస్తువులను అపహరించుటకు పసిబాలుని చేతులు, చెవులు మరియు తల కోసుకొని వెళ్లిపోయిరి. రక్షకశాఖవారు పరిశీలించుచున్నారు.

పిల్లవానిని బలాత్కారముగా చంపుట

ఔరంగాబాదు జిల్లాలో చేరిన గంగాపూరుతాలూకాలోని టాకళి నేగ్రామమున ౨౫ సంవత్సరముల వయస్సుగల వితంతువు నొక శిశువునుకని లజ్జచే శిశువు మెడపిసికి చంపివేసెను. పోలీసువారలకు ఈవార్త తెలిసి శిశుశవమును మరియు వితంతువును ఔరంగాబాదు దవాఖానకుచేర్చిరి విచారణచే మెడపిసుకుటయే బాలుని మరణమునకు కారణమని బయలుపడెను. ప్రసూతఅయిన స్త్రీ దవాఖానలోనే ఉంచబడినది, పోలీసువారు యింకా విచారణ చేయుచున్నారు.

నిజాం రాష్ట్ర పరిపాలనము

"ఈ రాష్ట్రీయ ప్రజలకు ఎన్నియో ఉపయోగకరములగు విషయములు గలవు.

తెలుగులోనే గాక ఉర్దూ, ఇంగ్లీషులలో కూడ ఇట్టి పుస్తక మింతవరకు వెలువడ లేదు."

డెమ్మీ సైజులో ౧౬౦ పేజీలు.

వెల, గోలకొండ పత్రిక చందాదారులకు నాలుగు అణాలు.

ఇతరులకు రు. ౦-౬-౦ లు, టపాఖర్చులు ౨అణాలు.

పుస్తకములు వీ.పీ. గా పంపబడవు. స్టాంపులు టపాఖర్చులతో సహా పంపవలెను

గోలకొండపత్రికా కార్యాలయము.

న్యాయస్థానములు

బిచ్చగానివద్ద ౩౨ రూపాయల కల్దారు నోట్లు

చార్మినారువద్ద యిదివరకు అర్థరు బిచ్చగాండ్లను ప్రజలను పీడించుచున్నారనే నేరముక్రింద అరెస్టు చేసినవిషయము తెలిసినదే. ఈ పకీరు అను నగరరక్షకశాఖ శాసనము దఫా ౬౯ క్రింద చాలాను చేసి నగరపోలీసు గౌరవ న్యాయమూర్తులగు నవాబుసయ్యదు మహమ్మదు మెహిదీహుసేన్ ఖాన్ గారి సముఖమున కేసు పెట్టబడెను ఈబిచ్చగాండ్లలో నొకడగు ప్రస్తుతమీర్‌ఖాన్ సత్యవదకు అమీర్ షా కుమారుడు ముబారకుషాకు న్యాయమూర్తులవారు ౪ రోజుల సాదాఖైదువిధించి, నిందితుని శరీరపరీక్షకు ఆజ్ఞయిచ్చిరి పరీక్షించుచుండగా ఒకమూటవచ్చెను దానినివిప్పగనే నూరు రూపాయాల కల్దారునోటు ఒకటి మరియు పదిరూపాయిల ౨౨ కల్దారునోట్లు వెల్లివవి. నేరస్థుని జైలులోకి త్రోలిరి

మరణశిక్ష ఖాయం

విషముయిచ్చి చంపివేసిన అభియోగములో జనార్దనకేశవులు మరియు డాక్టరులక్ష్మయ్యఅను వారలకు మరణశిక్ష వేసిరి తర్వాత సవరణలకొరకు నవాబు మిర్జాయార్ జంగు బహద్దురు మరియు నవాబు జీవన్‌యార్ జంగుబహద్దురు వద్దికి పంపించిరి దీనివెంట నేరస్థులుకూడా మురాఫా రూపమున నొకవిజ్ఞప్తిపెట్టుకొనిరి. న్యాయాధిపతులు మురాఫాను కొట్టివేసి ఈదిగువ ప్రకారము తమఅభిప్రాయం తెలిపిరి.

"ఈఅభియోగము కేవలము జనార్దనకేశవుల సలహాచేతను, ప్రోత్సాహముచేతను డాక్టరు లక్ష్మయ్య తనవెల్లరకు ఏ గా చెప్పుకొనుచున్నాడు, ఈతని ఎల్లరను ఔషధసేవ చేయుదురు.జీవ జనార్దన నారాయణ ఆపీఘోందు అశచేత, డాక్టరు లక్ష్మయ్య రూపాయాల ఆశచేతను విషముతాపినారు. యిటువంటివారల శిక్షలో తగ్గుదలకు ఏమాత్రము కారణము లభించదు. కావున వీరిండ్లశిక్షలో మార్పుకలుగ నేరదు.

దొంగనోట్ల అభియోగము

హైదరాబాదు ౨౧ షహరేవరు

ఈరోజు నగరపోలీసు మొదటి న్యాయమూర్తివారిసముఖమున దొంగనోట్లఅభియోగము పెట్టుకొనబడెను. నేరస్థులగు కిషన్‌లాలు వైపునుండి హైదరాబాదుకు చెందిన బ్యారిష్టరును, మరియు శ్రీయుత కాలీచరణ్ సేనా, యజ్ఞనారాయణ వైపునుండి మౌల్వీమహ్మూద్ అహమదు అన్సారి మరియు శ్రీయుత యన్.కే. రావుగారు, రామసింగు వైపునుండి శ్రీయుత కాలీచరణ్ సేనా, జగన్నాదప్రసాదు మరియుబుచ్చయ్య వైపునుండి శ్రీయుత శంకరరావుగారు, దేవకీనందన్ వైపునుండి శ్రీయుత కాలీచరణ్ మరియు మౌల్వీ మహమ్మదు దోద్దీన్, మరియు ఖాజుమలీఖాను వైపునుండి మౌల్వీసయ్యదుల్లాసన్ న్యాయవాదులు (వకీళ్లు) పైరవిచేయుటకు హాజరుండిరి.

"పత్తరములు మొదలగు కాగితములు ప్రభుత్వ పరిశీలు [గవర్నమెంటు కెమిస్టు]ని వద్దకు పరిశీలనకొరకు పంపియుంటిమికాని యింకా తిరిగి వచ్చియుండలేదని" తెలుపుచు నగరరక్షకశాఖ ఉపాధ్యక్షుడు [సుపరింటెండెంటు బల్దా]అగు మౌల్వీయమీనుమిర్జాగారు మరియుక వాయిదావముల కడుపుకోరిరి, కాని నేరస్థులవకీళ్లు ఈరోజే విచార

జ్ఞా నారాయణ మరియు దేవకీనందనలపైపును ౦డి జమానతులర్జీ పెట్టుకొనిరి. వీరలవకీళ్లు నేరస్థులను జమానతుపై విడుదలచేయుటకు వాదించిరి. శ్రీయుత ఎన్. కే. రావుగారు [యజ్ఞనారాయణ వకీలు] వాదించుచు తమవాదనకు అనుకూలమైన నిజాంరాష్ట్రములోని మరియు బ్రిటిషిండియాలోని కొన్ని నజీర్లతో రుజువుపరచిరి. మౌల్వీ యూనసుమిర్జాగారు వకీళ్ల ప్రత్యుత్తరముగా, ఈరోజువిచారణ అపివేయవలెననియు, పరీక్షించుటకు ప్రభుత్వపరిశీలునివద్దకు పంపిన కాగితములు తిర్గిరాలేదనియు, అందుచేత పరిశోధకుల వాజ్మూలములు తీసుకొనబడవనియు చెప్పిరి.

న్యాయస్థాన తీర్పు

పైజరిగిన వాద్వివాదములను చక్కగావింటి. ఉభయ వాదిప్రతివాదుల వాదన వినియున్నాను. ఈ అభియోగముయొక్క మిసలునుకూడా చక్కగా పరిశీలించితిని. ౧౭ షహరేవరురోజు విచారణకొరకై ఏర్పడియుండెను; కాని, అతారీఖుపై నేరస్థులు కొన్ని కాగితముల ప్రతులు (నకళ్లు) తీసుకొనుటకు ఒక వారముదినములగడువు కోరిరి. నాలుగురోజులు మాత్రమే గడువొసంగబడెను. ఈరోజు విచారణకై దినమేర్పడియుండెను; కాని, అభియోగసాక్ష్యము మొత్తం కొట్లకొలది కాగితములపై ఆధారపడి యున్నందున ప్రభుత్వపరిశీలుని పరిశీలనలో అలస్యంజరిగినందున పోలీసువారలనుండి వారముదినము లగడువు కోరబడినది. పోలీసువారల అశ్రద్ధ కాని తమకర్తవ్యములో వెనుకముందులు కాని జరిగియుండలేదు. ఇదియునుగాక ఒకనేరస్థుడు తన వకీలునేర్పాటుచేసుకొనుటకు ౪-౫ రోజులు గడువుకోరుచున్నాడు. జాలినోట్లను చేయు (౭౭) పరికరములను యితర వస్తువులను పోలీసువారు దాఖలుచేసినారు. యిదియునుగాక చాలావరకు కాగితములవల మరియు ౧౫౭ మంది సాక్ష్యములుకావలసియున్నవి. వీటి నెటున్నను ఇప్పటిపరిస్థితులననుసరించి జమానతుపై విడుదలచేయబడదు. ఎంతవరకు వలయుపరిసరములుండవో అంతవరకు ఏవిధమైన విచారణ [illegible]కదు.

అన్నివిధములైన సౌకర్యము లొసగవలెను

ఎల్లీబాయి మరియు దేవకీనందన్ పిన్నవారలనియు శరీరము అస్వస్థతగాయున్నదనియు, దేవకీనందన్ మహాభిమానియనియు, జైలులో మతకార్యముల కొటంకముగానున్నదనియు, శరీరస్థితి బాగుగాలేనప్పుడు జైలులోయున్న ప్రాణాపాయము కలుగునవియువకీళ్లు వాదించిరి. కావున ఈయిద్దరినేరస్థులను జైలు వైద్యశాలలోచేర్చి బహుశ్రద్ధగా ఉపచారము లచేయించుచు వలయుసౌకర్యముల నొసంగుటకు జైలు మొహతెమింగారికి వ్రాయనైను. ఇదియునగాక, జైలులోనుండిన బయటనుండి పెరవిచేసుకొనునంతటి వీలుచిక్కదనియుకూడా వకీళ్లవాదన. అందుచే నేరస్థులతోఎప్పుడు కలిసి తెలప్పుడు కలియుటకు సౌకర్యము లేర్పాటుచేయుటకు జైలు మొహతెమింగారికి వ్రాయనైను. కాగితసాక్ష్యమును మరియు యితర సాక్ష్యము జరుగనంతవరకు అభియోగములో ఏవిధమైనమార్పులు కలుగనేరవు. ఇదియేజమానతుఅర్జీని రద్దుపరచుటకు ముఖ్యకారణము. కావున విచారణకొరకు తిరిగి ౨౫ షహరేవరు ౧౩౪౯ ఫసలి విచారణకు తేవలెను. ఈ లోపుగా పరీక్షించుటకు పోయిన కాగితములను తెప్పించుకొని అన్నిసిద్ధముగానుంచుకొనవలెను. నేరస్థులు పోలీసువారి స్వాధీనములోనే యుండవలెను.

ఉద్యోగవిషయములు

ప్రభుత్వ కార్మికసంఘము మంతజెంయను గార్యసభ్యులు [illegible] అలీషాగారి ఉద్యోగ కాలపరిమితి తీరిపోవుటచే ఉద్యోగమునుండి రమించుచున్నందున వీరికిబదులు మౌల్వీ ఖా [illegible] గారిని నియమించుటకు అర్హి [illegible] బడనీవలెను తెలియు

స్వర్గీయ కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు

శ్రీరమణ మహర్షులవారి శిష్యుడును తపస్వియును సంస్కృతభాషలో గొప్పపండితుడును కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు అతిమూత్రవ్యాధివలన బాధపడుచు యీనెల ౨౫వ తేది శనివారమునాడు ఖరగపురమందు మృతినొందిరని వ్రాయవలసివచ్చినందుకు మిక్కిలి చింతిల్లుచున్నాము! శాస్త్రిగారు సంస్కృతపండితులైనను సంఘసంస్కరణాభిమానులు హరిజనులు అస్పృశ్యులుకారని ప్రమాణముగా వీరు నిరూపించియున్నారు. వీరు ఆంధ్రులకు చిరపరిచితులు. వీరిఆత్మకు భగవంతుడు శాంతినిచ్చుగాక యని కోరుచు వీరికుటుంబమునకు మనఃపూర్వక సానుభూతిని తెలుపుచున్నాము.

సెషన్ తీర్పు శిక్షలో హెచ్చింపు

ఔరంగాబాదు జిల్లాలోచేరిన బేగులారు తాలూకాలోని ఒకగ్రామ ముదుసలివాని భార్యయగు జమ్నాబాయి అనునామె వేరేయొక యువకునితో సంబంధము కలిగించుకొనియుండెను. విఠల్ మరియు భీమయ్యఅను ఇరువురుకూడా జమ్నాబాయితో సంబంధము కల్గించుకొనుటకు ప్రయత్నములు చేయుచుండిరి; కాని, జమ్నాబాయి నిరాకరించెను. ఒకరోజు రాత్రి విఠల్ మరియు భీమయ్య జమ్నాబాయి పడకగదిలో ఎవ్వరికి తెలియకుండా దాగికొనియుండిరి. ఉదయము ౫౦, ౩-౩౦ లేక ౫౦. ౪ ల వేళ జమ్నాబాయినికట్టివేసి తముకోరిక నెరవేర్చుకొని. చంపి, గదిలోవున్న నగలన్నియుదొంగిలించిరి. జమ్నాబాయిధర్తకు విఠలు మరియు భీమయ్యపై అనుమానమున్నటుల పోలీసువారికి తెలిపెను. పోలీసువారుతమ స్వాధీనముచేసుకొని న్యాయస్థానమున కొప్పగించిరి. ఔరంగాబాదుసెషన్ న్యాయమూర్తులు, "దొంగలించుట మనుష్యునిచంపుట" అను నేరముక్రింద ఒక్కొక్కనికి ౧౦ సంవత్సరముల శిక్ష విధించిరి. నేరస్థులు హైకోర్టులో విగ్రానిచేయగా మరిఅయిదు సంవత్సరములు హెచ్చించి ఒక్కొక్కనికి ౧౫ సంవత్సరములు శిక్షవిధించిరి.

అఖిలాంధ్రకథకుల సమ్మేళనం

కథలసంపుటాల ప్రదర్శనం

హైద్రాబాదు సుల్తానుబజారులోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమందిరములో ఆగస్టు ౯,౧౦ తేదీ, సోమవారాల్లో "అఖిలాంధ్ర కథకుల సమ్మేళనం" "కథలసంపుటాల ప్రదర్శనం" జరుగుతుంది.

కథకులు తమరచనలన్ని ప్రదర్శింపదలచే ముద్రితకథల సంపుటాల్ని ఈనిలయానికి ఆగస్టు ౭వ తేదివరకు చేరేట్టుపంప ప్రార్థితులు.

అఖిలాంధ్రులు హాజరై సమ్మేళనాన్ని జయప్రదముగ చేయకోరుతున్నాము స్వయంగా రాజాలనికథకులు తమ రచనల్ని పంపితే సమ్మేళనంలో చదివింపబడతాయి.

* * *

పై సమ్మేళన సమావేశ కార్యదర్శిగారిట్లు తెలుపుచున్నారు:—

సమ్మేళన శ్రీనందగిరి వేంకట్రావుగారి అధ్యక్షతక్రింద జరుగుతుంది.

ఈఆగస్టు ౯,౧౦ తేది, సోమవారాల్లో హైద్రాబాదు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమందిరంలో సమావేశంకానున్న అఖిలాంధ్రకథకుల సమ్మేళనానికి; పేరొందినకథకులు శ్రీనందగిరి వేంకట్రావుగారు బి.ఏ. ఎల్.ఎల్.బి. అధ్యక్షతవహించటానికి అంగీకరించారు.

ఉస్మానియా విద్యాపీఠ సహకారసంఘము

౨౪ షహరేవరు ఉస్మానియావిద్యాపీఠ సహకారసంఘము పోటీలలో ఈదిగువప్రకారము ఓట్లఫలితము తేలెను

అధ్యక్షులు.

జఫరుల్ హసన్ ౪౭౪

సమానురల్ని కి ౪౩౦

కార్యదర్శులు,

గోవిందరావుకు పోటీలేదు (యిదివరకు పోటీకినిల్చినవారు తమపేరును తీసివేయించుకొన్నారు)

గణపాలకులు

మహమ్మదు ఉమరుమహాజరుకు ౪౭౭

రామచంద్రనాయకుకు ౪౧౪

కోశాధిపతులు

మొయిద్దీన్ గారికి ౪౧౮

సాహెబ్జాదామీరు నజాబతుఅలీకి౪౪౦

విలేఖకులకు

ఈక్రిందివి ప్రకటించబడవు అవసరమగు చోట కారణములు సంక్షేపముగా ప్రక్కన తెలుపబడినవి.

౧. "అలువాలదేవాలయ సమాచారము" అనువార్త.

౨. "సతీఅనసూయ" అను విమర్శ

౩. "జంతుబలి ఖండనము" అనువ్యాసము

గోలకొండ పత్రిక

ధాత నామ సంII శ్రావణ శుII ౧౫

సోమవారము

కావ్యకంఠ గణపతి శాస్త్రిగారు

మహాముని కావ్యకంఠ గణపతి శాస్త్రిగారు వినుతికెక్కినటువంటి సంతాపమొందని విద్యావంతుడైన ఆంధ్రుడుండడు. ఆంధ్రదేశమందే కాక దక్షిణ హిందూస్థానమందును ఇంతటి సంస్కృత పండితుడును శాస్త్రపరిశోధకుడును మరియొకడు లేడని ఆతని ప్రతిపక్షులకు కూడ బాగుగా తెలిసినసంగతే. సాధారణముగా మన దేశములో సంస్కృత పాండిత్యమెంతయుండిన అంత "సనాతనత్వము" వృద్ధియగుట వాడుక. కాని మనశాస్త్రిలవారు న్యాయమందే దృష్టియుంచి యెల్లప్పుడును తమధర్మమును నిర్వహించెడివారు.

చూచుటకు ప్రాచీనాచారములు కలవారుగా గనపడెడివారు. స్ఫురద్రూపులు. పొట్టివారును బక్కపలుచనివారును. చిన్నగడ్డము, మీసములు, నొసటితిలకము, మెరిసేకన్నులు, కంచుమ్రోగినట్లు తొణుకుబెణుకులేని పటుత్వముతో కూడిన వాక్సంపద, హాసన్ముఖత్వము-ఇవివారితో నొక్కమారుమాట్లాడిన వారందరిమనస్సులలో ముద్రితములైన విషయములు. అంతగా సంగీతప్రవీణులుకారు, కాని శ్లోకములు చదివినా సభయంతయు ఆ మనోహరకంఠములో లీనమైపోయెడిది. ఎప్పుడుఆపునో, యింకా కొంత సేపుపాడిన బాగుండును కదా యని భావించుకొనెడివారు. తెనుగులో ద్విపదలు చదువుటలో ప్రవీణులు ఈనాడు లేరు భారతకవుల కాలములోనే ద్విపదకు గౌరవస్థానము లేకపోయెను. ఆకాలములో తెనుగువారి గానకళ, కవిత, భావములు, చరిత్ర-సర్వము నానావిధముల గు ద్విపదలలో నుండెయుండెను. అట్టిద్విపదయందు మన గణపతిశాస్త్రిలవారికి చాల అభిమానము. వారువ్రాసిన ఆర్ద్రి తెనుగు కవితలో ద్విపదయే ప్రధానము.

శ్రీశాస్త్రిలవారు తరచుగా తమమాతృభాష సంస్కృతమే యని అభిమానపూర్వకముగా చెప్పెడివారు. అనగా వారిమాతృభాష ఆంధ్రమైనను సంస్కృతములో అపారమైన కృషిచేసినవారును సంస్కృతము మాట్లాడుటలో ఆంధ్రభాషకన్న పదంతలు నడిగా, అందముగా సలక్షణముగా ఉపన్యాసమిచ్చి శ్రోతలను ముగ్ధులనుగా జేయువారు.

అట్టి పండితప్రకాండుల భావములకు విలువహెచ్చు. వారు ధర్మశాస్త్రముల సమన్వయించి యథార్థము బయటపెట్టుటలో జంకకుండిరి. వారు అస్పృశ్యతాదోషము శాస్త్రసమ్మతముకాదని వాదించెడివారు. వారు వితంతు వివాహములంగీకరించినారు. "వితంతు" అను శబ్దమేమాత్రమువారికినచ్చకుండెను. "పునర్భూ" అని శాస్త్రోక్తముగా ననుచుండెడివారు మాటయెట్టిదైననేమి, పర్యవసానమొకటే. వారు సభలలో నిలిచి మాట్లాడిన ఎంతటిప్రగల్భుడైన ప్రతిపక్షియైనను నోరుదెరచుటకు జంకెడివాడు. అందుచేతనే వీరనిన సనాతనులకు కొంత గిట్టకుండెను. పత్రికలలో వీరితో వాదానికప్పుడప్పుడు కాలు ద్రవ్వేవారు. వీరి వాదములో ఇతరులన్యపకోపించుట వ్యక్తిదూషణములు చేయుట, అసంబద్ధపు చర్చలుచేయుట, తీవ్రముగా వ్రాయుట-అనుగుణములు మృగ్యములుగా నుండెడివి.

మంచిపరిశోధకులు, ఋగ్వేదము మొదలుకొని నిబంధములవరకును వారికినుపరిచితములు. అపూర్వమైన పరిశోధనలు చేసి ఆశ్చర్యకరముగు విషయములు బయటపెట్టువారు. వారి భారతోపన్యాసము చదివినవారికీయంశము బాగుగా విశదమగును.

ఆంధ్రదేశములో సాహిత్యాచార్యుల (Literary giants) క్షామము గలించుచున్నది. వేదము వేంకటరాయశాస్త్రి, కల్లూరువేంకటరాయ శాస్త్రి, తిరుపతిశాస్త్రి, బాలసరస్వతిబుక్కపట్నం శ్రీనివాసాచార్యులు, మున్నగుమహాపండితులు పోయిరి. వారికన్న మించిన మన గణపతిశాస్త్రి మనల విడిపోయెను. ఇట్టి వారు ప్రకృత వాతావరణములో ఇక పుట్టుటకల్ల. ఇప్పటివారు పండితులను మ్యూజియంలో పెట్టమందురు. పరిశోధనయన్న నేటివారికి తలనొప్పి సాహిత్యమన్న ఉప్పుపప్పు కొనివచ్చు శబ్దమందురు. మేమువ్రాసినదే ప్రమాణము అనగా విస్సన్న చెప్పినదే వేదమన్న కాలమిది.

మన హైదరాబాదు సికింద్రాబాదు వాస్తవ్యులకు శాస్త్రిగారు చాల పరిచితులు. వారు సికింద్రాబాదులో కొన్ని సంవత్సరములుండిరి. వారియుపన్యాసములనేకములు ఈనగరములవారు వినియానందించినవారున్నారు. వారికిచ్చట చాలమంది శిష్యులుకలరు. ఈశిష్యవర్గముపై నిప్పుడు కొంతశిష్యధర్మము నెరవేర్పవలసినదికలదు. మా శాస్త్రిలవారు అప్పుడప్పుడు వ్రాసిన వ్యాసములను, పత్రికలలో ప్రకటితములైన వాదోపవాదములు, ఉపన్యాసములు, వారువ్రాసిన రమణగీతలు, మున్నగునవి సంపుటముగా కూర్చి ప్రకటించుట చాల అవసరము. ఈపని యిచ్చటివారు తప్పక చేయుట భావ్యము. శాస్త్రిలవారు ఇంతప్రచండ పండితులైనను ఏమియుప్రబంధములు వ్రాయలేదని జనులభావము. యదార్థమేమన వారు సుమారు ౧౦౦ పెద్దగ్రంథములు సంస్కృతములో వ్రాసినారు. కాని యీనాటికవియశఃప్రార్థులవలె సజనబజచ్చు కొట్టించుకొని పత్రికలలో పొగిడించుకొను స్వోత్కర్ష వారిలో లేకుండెను. వీరుసుమారు ౩౦ఏండ్లక్రిందట తిరువణ్ణామలై అను ఆర్కాటుజిల్లాలోనిపర్వతప్రదేశమందుండెడి రమణమహర్షులను గొప్ప భక్తులకు శిష్యులైయుండిరి. ప్రతిసంవత్సరము ౬నెలలకాలము శ్రీమహర్షుల సన్నిధిలో నుండి శాస్త్రిగారు తపస్సుచేసుకొనుచుండిరి. రమణ మహర్షిగారికి సంస్కృతము రానేరాదు. మాతృభాష అరవము. విద్యావంతులుకారు. అట్టివారి పాదసేవకులుగా నీమహామునిగారు ఉండియుండుటచేజూడ ఆమహర్షులగొప్పతనము, కావ్యకంఠులవారి జిజ్ఞాసాపిపాస అపారమని వెల్లడికాగలదు.

శ్రీశాస్త్రిలవారి యకాలనిర్యాణము ఆంధ్రులకు తీరనినష్టము కలిగించినది. వారియాత్మకు శాంతికలుగుగాక. వారి బంధుమిత్రాదులకు మా హృదయపూర్వక సమాశ్వాసనములు. వారాదర్శప్రాయులు. వారుభౌతికరూపమున మనలో లేకున్నను వారుచిరంజీవులే. ఆంధ్రలోకము వారినెన్నడును మరువజాలదు. వారిస్మృతిని శాశ్వతముగానిలుపుటకై పై సూచించనరీతిగా వారియభిమానులందరును ప్రయత్నింతురుగాక.

గద్వాల ప్రసవాలయము

శ్రీ గద్వాల మహారాణీగారు తమ ప్రధాననగరమగు గద్వాలలో నొకప్రసవాలయము కట్టించుచున్నారని వినుటకు చాలా సంతోషమైనది. ఇది వారి భావవైశాల్య నిదర్శనము. మన దేశములో మిస్ మేయోగారనినటుల ప్రసవపద్ధతులు చాల మొరటుగానున్నవి. నిజాం రాష్ట్రపు గ్రామములలో ఈ విషయమున ప్రజలును ప్రభుత్వమువారును చేయవలసినకృషి అపారముగానున్నది. పల్లెగ్రామములలో సాధారణముగా మంగలిస్త్రీలే (నాయీబ్రాహ్మణ స్త్రీలే) మంత్రసానులు. ఈమంత్రసానులు చేయు కర్మలన్నియు అశాస్త్రీయములు, అసహ్యకరములు అనవచ్చును. వారుస్వయముగా మురికివారు. వారికి కాన్పులసంగతి తెలియదు. వీరిఅజ్ఞానమువలన దేశములో అనేకస్త్రీల ఆరోగ్యము చెడిపోవుట తల్లులు, శిశువులు చనిపోవుట సంభవించుచున్నది. అందుచేత విద్యావంతులలో నీకాలములో చాలమంది యింటిలో కాన్పులగావించుటకన్న సర్కారీప్రసవశాలలకే తమస్త్రీలనుపంపుట మంచిదని భావించుకొని ఆప్రకారమే చేయుచున్నారు. గొప్పగొప్ప నవాబులును, జాగీర్దారులును, సర్కారీగజెటెడు అధికారులు కూడా నగరములోని సర్కారీ ప్రసవశాలలకు తమస్త్రీలను పంపుచున్నారు. ఇంటికంటె గుడిభద్రమన్న సామెత జయప్రదమైనది.

ఇట్టి సందర్భములలో ప్రభుత్వమువారు గ్రామములలోనిమంత్రసానులకు ఒక సంవత్సరమైన ప్రతితాలూకా ప్రధానస్థలములలో ప్రసవశాల నేర్పాటుచేసి క్రమశిక్షణ మిప్పుటయో లేక నగరములో ప్రసవశాలలో ప్రభుత్వవ్యయముతో శిక్షణమిప్పించి సనదు లిచ్చుటయో చాలఅవసరము, మరియు అట్టిసనదులేనివారు మంత్రసాని పనిచేయ కూడదనియు శాసించుట అవసరము.

మన రాష్ట్రములలో ప్రసవశాలలు చాలతక్కువ. అట్టితరి శ్రీ మహారాణీగారు స్త్రీలయభివృద్ధిని దృక్పథమందుంచుకొని తమసంస్థానములో నొకప్రసవశాలను కట్టించుట సర్వజనులకును సంతోషమును కలిగింపకమానదు. మన రాష్ట్రములో అనేక రాణీలుకలరు. వనపర్తి, జటప్రోలు, గోపాలుపేట, చించోళీ, మున్నగుసంస్థానములలోను స్త్రీల యారోగ్యాభివృద్ధిని దృష్టియందుంచుకొని వారును మనగద్వాల శ్రీమహారాణీగారివలె ప్రసవశాలలను తమతమ సంస్థానములలో నిర్మించి ఉచితముగాను బీదలకును ధనికులకును సమానముగాను సర్వకులస్థులకు సౌకర్యములు కలవిధాను సదాజరుగునట్లేర్పాటు చేయుదురని ఆశించుచున్నాము.

మరల శ్రీమహారాణీగారిని మేము హృదయపూర్వకముగా నభినందించుచున్నాము.

సిల్వర్ జూబిలి జరుగగ తలచు వతన్దా హెచ్చరిక

ప్రభుత్వప్రకటన శాఖవారు మాకీదిగువ ప్రకారము తెల్పుచున్నారు.

జాగీరుదార్లు మొదలగు వతన్దార్లు రజతోత్సవపు ఏర్పాటులు తీసివేయబడవనియు, [illegible]తోత్సవము జరుగదనియు, ఇకవారు యివ్వవలసిన చందాలు యిచ్చుటలేదనియు, అతీసనము అంతగా శ్రద్ధవహించుట లేదనియు [illegible]ములు మరియు జాగీరుదార్ల పరిశోధన [illegible] కార్యదర్శిగారు మాకువ్రాసియున్నారు. [illegible]న అట్టితలంపును మార్చుటకై ప్రభుత్వశాఖవారి అనుజ్ఞబడసి మొత్తము వతన్దార్లకు తెలియపర్చేదేమనగా, రజతోత్సవము రద్దుకాలేదు; [illegible]ని ఆపివేయబడెను, ఇదివరకువలెనే [illegible] ల చందాలు వసూలు చేయబడుచునే యున్నవి. జాగీరుదార్లును సంస్థానాధీశ్వరులును, జమీందార్లును మరియు ఇతరవతన్దార్లును కమిటీ నిబంధనప్రకారం మీమీ శక్తివత్సరాదాయములలో నూటికి రు౧చొప్పున ఈదిగువ చిరునామాకు పంపించగలరని నమ్ముచున్నాము. జిల్లాలో నుండువారు తమతాలూకా అధికారికిగాని లేక మండలాధికారికిగాని చెల్లించి రశీదు పొందవచ్చును. హైదరాబాదులో నివాసముగా నున్నవారలు తమచందాధనమును [illegible] చెల్లించి రాజకీయశాఖ లేక [illegible] మహాపతి మరియు సిల్వరుజూబిలీసంఘ కోశా



ధిపతియగు [illegible] ప్రసాదుగారికి లేక రజతోత్సవపు కార్యకారిణీ సంఘ కార్యదర్శియగు రాజాబహద్దరు వేంకటరామారెడ్డి [illegible] గారికి [illegible].

లోకమాన్య తిలకుగారి పుణ్యదినము

(విలేఖరి)

౧ఆగస్టు ౧౯౩౬. శనివారము నాడు, సాయంత్రము ౬గంటల వేళ సుల్తానుబజారులో "నిజాంవిజయ" పత్రికాసంపాదకులగు శ్రీయుత లక్ష్మణరావు ఫాటకుగారి భవనమున లోకమాన్యుని పుణ్యదినసందర్భమున నొకసమావేశము జరిగియున్నది. సుమారు నలుబది సభ నలంకరించిరి. దాదాపుగా అందరును మహారాష్ట్ర సోదరులు, ప్రారంభమున వేదమూర్తులగు బ్రాహ్మణులు వేదపాఠము సల్పిరి. తదుపరి దేశభక్త వామన నాయకుగారు శ్రీయుత పాటకుగారినూచనపైన, తిలకుమహాశయుని పటమును పుష్పమాలాలంకృతముగా జేసిరి. పిమ్మట శ్రీయుత శ్రీనివాసరావుశర్మ బి ఏ బారిష్టరుగారు అనాటి సమావేశము యొక్క ప్రాముఖ్యతను, లోకమాన్యుని సేవావిశేషమున వివరించిరి. అసందర్భమున నే వారు గతఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలలో నుత్తీర్ణులైన యిద్దరు విద్యార్థులను ఈసందర్భమున గౌరవించుటకూడ అనాటి సభయొక్క యుద్దేశమని చెప్పిరి. వీరిలో నొకరు శ్రీయుత కులకర్ణిగారు [బి. ఇ లో అత్యుత్తములు] రెండవవారు శ్రీయుతపుర్నాలేగారు [బి. ఎస్సిలో అత్యుత్తములు] వీరిద్దరును అధ్యక్ష మహాశయుని వలన పుష్పమాలాలంకృతులుగా చేయబడిరి. తరువాతవీరిని సమితియొక్కయు వకమిత్రుడుకూడసత్కరించెను. ఇట్లు గౌరవింపబడిన యువకులు, తమకృతజ్ఞతను తెలుపుచు ప్రసంగములు సల్పిరి. సభాసదులందరికి శ్రీయుత లక్ష్మణరావుఫాటకుగారుపాలుపానీయము గానిచ్చి సన్మానించిరి. సుమారు ఏడు గంటలవేళ సమావేశము ముగిసినది.

పూర్వము లోకమాన్యుని పుణ్యదినసభలు గొప్పగా సమావేశమగుచుండెడివనియు, నేటి సమావేశము నుగుట కష్టమైపోయినందున ఇట్టి చిన్న కములతో సంతోషించవలసి వచ్చినదనియు ఈమాత్రపు సదవకాశము గలిగించిన శ్రీయుత ఫాటకుగారు పశంసనీయులనియు శ్రీయుత శర్మబారిస్టరుగారు తమప్రసంగమున వివరపరచిరి.

సభకువచ్చినవారిలో ప్రముఖులు, దేశభక్త వామన నాయకు, శ్రీయుతులు రామచంద్రనాయకు, కాశీనాధరావువైద్య, పాండురంగరావు జోషి; అంబాదాసరావుఅడ్వకేటు,వాసుదేవరావుహార్లికరుమున్నగువారు అంతటి గొప్పవాని స్మరణకై ఇంతటి కొద్దిసమావేశము జరుగుటకు నిమిత్తకారణములనుగురించి జనులు చాలనొచ్చుకొనిరి. సభలో నుత్సాహము ఎక్కువ కనుపడుటలేదు. పోలీసు ఉద్యోగులు కనుపడుటలేదు.

జాగీరు రైతులు గ్రామము వదలిపోవుట

ఔరంగాబాదుజిల్లాలో నవాబు బహాదురుఆలీఖాన్ గారి జాగీరులో చేరిన వాల్సాయపుగ్రామపు గొల్లవారలను జాగీరు తాత్కాలిక తహశీల్దారుగారు అన్యాయమైన కోరికల నెరవేర్చుటకు చాలాకష్టములపాలు సేయుచుండెను. ఇట్టికష్టములను గ్రామగొల్లలు సహింపనేరక భార్యాపిల్లలతోసహా ౧౫౦ కుటుంబములు గ్రామమువదలిరి. రామేయాన్ గారియిస్టేటులో చేరిన మాహోరఆను గ్రామములో చేరినారు. వీరలకుండుటకు స్టేటువారినుండి గుడిసెలువేసుకొనుటకు అనుమతియివ్వబడినది. యీ గొల్లలచే వాల్సాగ్రామములోయున్న యితర రైతుల కుటుంబములను కూడా చెరచునేమో యని శంకింత్రు.

కృతజ్ఞత

మాతృభారతి ద్వితీయ వార్షికసంచిక

శ్రీశ్రీశ్రీ జటప్రోలు మహారాణీగారు మాతృభారతి ద్వితీయవార్షికసంచిక ముద్రణసహాయము నిమిత్తము రూ ౫౧ ఇరువదియాపాయిల విరాళమును దయచేసి ప్రోత్సహించిరి. బాలికలఉన్నతపాఠశాల విద్యార్థినీసంఘమువారు శ్రీమహారాణీగారియెడ సవినయమైన తమహృదయపూర్వకమగు కృతజ్ఞతను సూచించుచున్నారు.

మాతృభారతి సంపాదకురాలు,
వి. సుందరమ్మ

మున్సఫీ భవనముల నిర్మాణమునకు ప్రభువుగారిఆజ్ఞ

యిదివరకు ఈదిగువఉదహరింపబడిన మున్సఫీభవనములనిర్మాణమునకై ప్రభుత్వశాఖనుండి అనుమతించినటుల తెలుపబడెను. ప్రభువుగారు ఫర్మానుద్వారాకూడా ఆజ్ఞయిచ్చినటుల తెలియుచున్నది —

మహబూబునగరము జిల్లాలో చేరిన అచ్చంపేట తాలూకా మున్సఫీ భవనమునకు రు ౪౧౭౫౦లు. మహబూబునగరము జిల్లాలోచేరిన కల్వకుర్తికొరకు రు ౪౧౭౦౦లు. మహబూబునగరము జిల్లాలోచేరిన పర్గికొరకు రు ౩౯౩౩౦లు. గుల్బర్గా జిల్లాలోచేరిన యాదగిరికొరకు రు ౩౯౦౦౦లు.

మాతృభారతి—ద్వితీయ సంపుటము

సుల్తాన్ బజారులోని బాలికల ఉన్నతపాఠశాలాపక్షమున వెలువడు మాతృభారతి ప్రథమసంపుటమునుగూర్చి మానవులకు తెలిసియేయున్నది. మాతృభారతి సచిత్ర–లిఖిత–మాసపత్రికయేయైనను, ఉదారహృదయులగు ప్రజాహితైషుల ప్రోత్సాహమువలన సంవత్సరసంచికగా తయారుచేయబడుచు వచ్చుచున్నది. క్రిందటి సంవత్సరము ప్రథమసంపుటము వెలువడి, ప్రజలమన్నిక నందినది. ఈసంవత్సరము ద్వితీయసంపుటము ముద్రింపబడినది. మాతృభాషలో విద్యనభ్యసించు చిన్నచిన్న బాలికలు ప్రయత్నించి వ్రాయు వ్యాసములు స్త్రీవిద్యాభిలాషులెల్లరు అత్యంత సహృదయతతో ఆదరింపవలసినదేగదా! ఈసంవత్సరపు సంపుటము ముద్రించుటయందు ఎందరో ధనికులు సహాయము చేసిరో, అందరికిని పలువందనములు యాశించెదము. ఇక సంపుటము ఈఆగస్టు ౧౪ తేది శుక్రవారము నాడు జరుగబోవు మాతృభారతి జయంత్యుత్సవ సందర్భమున ప్రజలకందజేయబడును అతురతతో వేచియుండురుగాకయని వేడికోలు. మూల్యము రు ౦–౮–౦లు మాత్రమే నిర్ణయింపబడినది.

ఇట్లు
ముఖ్యసంపాదకుడు

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల	రు	౧–౦–౦
ఇతరులకు	,,	,,	౨–౦–౦

వృద్ధవనితకు క్రొత్త దంతములు

హంగరీ దేశములో ఒకవనిత ఇటీవల చికిత్సపొందుటకై డాక్టరువద్దకు వచ్చెను. డాక్టరు పరీక్షించి పండ్లువచ్చుచున్నవని చెప్పెను. తరువాత కొన్నిదినములకు ౧౪ పండ్లు వచ్చినవి. అవి తెంతుపు వయసు ౭౬ సంవత్సరములని తెలియుచున్నది.

తనమరణకాలము సరిగా తెల్పిన జ్యోతిష్కుడు

కలకత్తాలో నొకవనితకు విపరీతమగు జబ్బుచేసినందున జీవించుటదుర్లభమని డాక్టరు చెప్పిరి, కాని రోగికుమారుడు తనతల్లి అప్పుడు మరణించదనియు తనసోదరమాత్రము కొలదిదినములలోనే మరణించగలడనియు, తాను ౧౯౫౭ సంవత్సరము జూను ౧౭ తేది మరణించెదననియు చెప్పెను కొన్నిరోజులకు అతనిసోదరి మరణించినది తల్లి ఆరోగ్యముగానున్నది

---

౭౦ పండ్లవానికి ౧౬ పండ్ల భార్య

ముల్తాన్ అనే గ్రామములో ౭౦ సంవత్సరములుగలవాడు ౧౬ సంవత్సరముల కన్యను వివాహమాడెను. ఆమె తనకద్దపనిచేయువానిని ఎత్తుకొనిపోయెను ముసలివాడు కోర్టులో ఫిర్యాదుచేసెనట.

మద్రాసు కాంగ్రెసు భవనము సామ్యవాదులసభకు నిరాకరించబడుట

మదరాసు సామ్యవాదసంఘసభను మద్రాసులోని కాంగ్రెసు భవనములో జరుపుటకు తమిళనాడు కాంగ్రెసువారి అనుమతి జూలై ౨౬వ తేదినాడును మరల జూలై ౨వతేదినాడును కోరబడెను. మొదటిలేఖకు మద్రాసుకాంగ్రెసు కార్యకారిణీసంఘమువారి సిఫారసు మన్నింపబడినదనియు జవాబుయిచ్చెను. కాంగ్రెసు మహాసభయొక్క కార్యకారిణీ సంఘసభ్యులును, అఖిలభారత సామ్యవాది సంఘసభ్యుడును అగు అచ్యుత పట్వర్ధనుగారిని సన్మానించుటకై ఈసభజరుపబడునని, డి. రామమూర్తిగారు తెలిపి అనుమతికోరగా అనుమతినీయ వీలులేదని శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారి సంతకముతో జవాబుచేరెను. ఈ ఉత్తరప్రత్యుత్తరములన్నియు మద్రాసు కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శి బి శ్రీనివాసరావుగారిచేత పత్రికలలో ప్రకటింపబడినవి. ఈప్రకారముగా తమిళనాడు కాంగ్రెసుసంఘము నుండి అనుమతి దొరకలేదని ఈనెల ౨౫వతేది తిలకుఘాటులో జరిగినసభలో ప్రకటింపబడెను. పట్వర్ధనుగారు తమిళనాడు కాంగ్రెసువారి ఈ చర్య "కాంగ్రెసు కార్యసంఘసభలలో సామ్యవాదులు మాటలాడవచ్చును గాని, దేశములో ప్రజలఎదుట వీరు సామ్యవాదమునుగూర్చి మాటలాడగూడదు. అటుల మాటలాడినచో ప్రజల భావములు సామ్యవాద సిద్ధాంతములచే కలుషితములగునని వీరు తలచుచున్నట్లున్నది" అని ఆక్షేపించినారు.

మదరాసు శాసనసభకు క్రొత్త కాంగ్రెసు అభ్యర్థి

మదరాసు శాసనసభలో సభ్యులగు ఏ. రంగనాథ మొదలియారుగారు తిరుమల, తిరుపతిదేవస్థానమునకు కమిషనరుగా నియోగింపబడుటచే కాళీయయిన స్థానమునకు కర్ణాటకరాష్ట్రముల కాంగ్రెసుసంఘములుకలసి బళ్ళారిజిల్లాలోని హాస్పేట వాస్తవ్యులును వ్యవసాయశాస్త్రకోవిదులును నగు [illegible] నాగన్నగారు [illegible]. డి. గారిని అభ్యర్థి నిలిపినారు. వారిని గెలిపించుటకై ఆంధ్ర కర్ణాటక కాంగ్రెసుసంఘములు రెండును ప్రయత్నము చేయుచున్నవి.

ఏ సంఘమువారైనను జాతీయతకు అడ్డు నిలువరాదు

జిన్నాగారి ముస్లిం పార్లమెంటరీ బోర్డు ఇందులకు విపరీతము

షేక్ గాలిబుసాహెబు అభిప్రాయము

జాతీయతకు అడ్డువచ్చు ఎట్టి ప్రయత్నములనైనను ఏసంఘమువారైనను చేయరాదనియు, జిన్నాగారు స్థాపించిన ముస్లింపార్లమెంటరీ బోర్డు లక్షణములు ఇందులకు విపరీతములనియు, జాతీయవాదులందరు ఐకమత్యముతో కలిసిపని చేయవలసిన అవసరముగలదనియు గుంటూరులోని బ్రాడీపేటవాసియగు షేకుగాలిబుసాహెబు ౨౫-౭-౩౬ నాడు వ్రాసిపంపిన ట్టి యొక దీర్ఘలేఖ ౨౯-౭-౩౬ హిటేంద్ర పత్రికలో ప్రకటించబడినది. ఆలేఖలోని ఈ క్రిందిభాగములలోని భావములు గమనించదగినవి:—

కీర్తిశేషులైన డా. అన్సారిగారి మహిమవల్ల భారతదేశము పార్లమెంటరీబోర్డు మయమై పోయింది. శాసనోల్లంఘనము ఆపివేసిన తర్వాత దేశములో జీవములేకుండెను. తిరిగి సజీవునిగా జేయుటకు శాసనసభాప్రవేశమను పార్లమెంటరీవిధానమును కాంగ్రెసులో ప్రవేశపెట్టి, గాంధిగారిని ఒప్పుగించి అధిక సంఖ్యాకులచే ఆమోదింపజేసిరి ఇదిసదుద్దేశములతో స్థాపించబడినది. దీనివల్ల దేశములో దేశీయమహాసభయొక్క పలుకుబడి నిరూపించబడినది. కాని, ప్రస్తుతం దేశములో అన్నితెగలవారును ఈ పార్లమెంటరీబోర్డుస్థాపించి వారివారి స్వార్థమును వెలిబుచ్చుచున్నారు. అనవసరమైనబోర్డులు అనేకములు బయలుదేరినవి. వాటిలో ఏది సత్యమైనదని చెప్పుటకు వీలులేదు. ఏసంఘమైనను,ఆయా సంఘముల అభివృద్ధిని కోరుటలో తప్పేమియు లేదు. సంఘసేవచేయుటలో ద్రోహమేమియు లేదు. కాని ఏసంఘముగాని, సంఘసేవకుడుగాని చేయునట్టిది జాతీయాభివృద్ధికి అడ్డురాకూడదు. సంఘముయొక్క శ్రేయము జాతీయాభివృద్ధికిని దేశక్షేమమునకును తోడ్పడవలయును. ఇప్పుడు దేశములో ముఖ్యముగా మహమ్మదీయుల పార్లమెంటరీబోర్డు జిన్నాగారిచే స్థాపించబడినది. తరువాత సిక్కులబోర్డనియు,హరిజనులబోర్డనియు, ప్రతిదినము వార్తలద్వారా చూచుచున్నాము. కాంగ్రెసులో అన్నిమతములవారును, తెగలవారును యున్నారు.అందుచేతనే కాంగ్రెసుకు దేశమున కంతకు ప్రాతినిధ్యము వహించుయోగ్యత యున్నది ఐకమత్యముకొరకు కాంగ్రెస్సు అనేకపర్యాయములు ప్రయత్నించినను, ఉభయమతములలోను కొందరు స్వార్థపరులవల్ల సాధ్యమైనదికాదు. జాతీయమహాసభలో మతము ప్రధానమని చెప్పుకొనువారికి తావులేదు. అందుచేతనే మాలవ్యాగారు ఎంతగొప్ప జాతీయవాదిఅయినను మతము పేరిట భిన్నులగుటచేతనే కాంగ్రెసునుండి చీలి పోవలసివచ్చినది. గడచినమాసములో లాహోరునందు సమావేశమైన ముస్లిములీగు పార్లమెంటరీబోర్డువారు వారిప్రణాళికలో మహమ్మదీయుల జాతీయతను, త్యాగమును, దేశసేవయును వ్యక్తపరచిరి. "౧౧ మహమ్మదీయులు తమ సోదరహిందువులతో స్వతంత్ర సమరమున సమానముగనిలచి దేశభక్తిలో ఏమాత్రమును వెనుదీయలేదు." అనిప్రకటించిరి. అట్లయిన, మహమ్మదీయులు కాంగ్రెసువారితో ఏకీభవించి రానున్న రాష్ట్రఎన్నికలలో కలసి ఎందుకుపని చేయరాదు. ప్రాతినిధ్యము ఎన్నికలకు [illegible] సువారి [illegible]ముకన్న తగ్గించవలెను, మహమ్మదీయులు సమానత్యాగము చూపినపుడు [illegible] న్న తక్కువనయని, లీగువారేమయములు తగ్గింప[illegible]వి. [illegible] తగ్గింపుము [illegible]లో లీగు[illegible]

...తిద్వారా మహమ్మదీయులగౌరవము తగ్గినదని చెప్పకతప్పదు. వేరువేరు బోర్డులవల్ల సంఘములకు ఎక్కువలాభమని తలచినదేశమునకు ఎంత నష్టమో యోచించకున్నారు. వేరువేరుగా నుండడము ప్రభుత్వమువారికి ఇష్టము. సంఘముపేరిట కొందరుమంది వ్యక్తులకు అధికారలాభము కలుగునుగాని, తిద్వారా సంఘమునకుగాని, దేశమునకుగాని లాభములేదు. నూతన రాజ్యాంగచట్టము పనికిరాదని చెప్పుచు, దానిలోనున్న స్వల్పలాభముకొరకు స్వీకరించుటమంచిదని చెప్పు లీగువారి రాజకీయరీతికిగూడ భిన్నము గానున్నది. కాంగ్రెసువారి లక్ష్యము,ఈరాజ్యాంగచట్టమును ప్రతిఘటించి ప్రజాసముదాయమునకు ఒప్పుదలగలచట్టమును సంపాదించుటయైయున్నది. దీనివల్ల దేశమునకులాభము,కాని ముస్లిములీగువారి ఆశయమువల్ల దేశమునకులాభములేదు అందువల్ల లీగువారిదృష్టి స్వల్పమని చెప్పకతప్పదు. సంయుక్తనియోజకవర్గములైన ఇంత కష్టముండెడిదిగాదు. ఇప్పుడు ప్రత్యేక నియోజకవర్గములుగాన, లీగువారును, కాంగ్రెసువారును ఏకమై కార్యక్రమమును నిర్ణయించుకొని, నిజాయితీయైన జాతీయవాదులనే ఎన్నికలలో నిలుపునట్లు ఏర్పాటుచేసిన ఎంతయో బాగుండును. సాధారణముగా స్వాతంత్ర్యదేశములలో భిన్నభిన్నరాజకీయసంఘములకు తావులేదు.

ఈభావములతో లాహోరులో నాలుగుమహమ్మదీయపత్రికల సంపాదకులు గావించిన యొకప్రకటనలోని అంశములనుగమనించుడు. "క్రొత్తభారతరాజ్యాంగశాసనప్రకారము శాసనసభలందుచేరి రాష్ట్రప్రభుత్వ వ్యవహారములను జరిపించుమంత్రివర్గాధికారమును సంపాదించు విషయములో మహమ్మదీయులు ఇతరపక్షములతో ఒడంబడికలుచేసికొనవలసివచ్చుననియు అట్టిప్రయత్నములిదివరకే ప్రారంభమైననియు చెప్పుచు అట్లుచేసికొను ఒడంబడికలలో ఈ క్రిందివిషయములను ముసల్మానులు మరువరాదని హెచ్చరించుచున్నారు:—

౧. "కమ్యూనల్ అవార్డు" అనబడుసాంఘికనిర్ణయమునకు విరుద్ధముగ పోరాడ దలచినచో ముందుగా దేశమందలి ముసల్మానుల అభిప్రాయము ననుకరింపవలెను. ప్రత్యేకనియోజకవర్గపద్ధతి తీసి,సంయుక్తనియోజకవర్గపద్ధతి ఏర్పరచదలచినచో మహమ్మదీయుల జనసంఖ్యకు తగినప్రాతినిధ్యముండునట్లుచూడవలెను.

౨. ఉద్యోగస్థానములకు తగినమహమ్మదీయులు దొరకుపరతుమీద రాష్ట్రములోని ప్రభుత్వోద్యోగములలో నూటికి ౩౦ వంతులు ముసల్మానులకు నిర్ధారణగానిచ్చునట్లు ఏర్పాటుచేయవలెను. ౩. మహమ్మదీయులకు మాత్రమే సంబంధించినశాసనములకు విరుద్ధము జరుగదు. ౪. విద్యావిధానములో సంస్కృతము,హిందీ, గురుముఖీ భాషలతోపాటు మహమ్మదీయుల భాషలగు అరబ్బీ, ఫార్సీభాషలను ప్రోత్సహించవలెను. ౫. పంజాబులాండ్ ఏలియనేషన్ ఆక్టుకు విరుద్ధముగజరుగరాదు. ఐదు మూలసూత్రములకును భిన్నముగజరిగినచో మహమ్మదీయపత్రికలు చాలతీక్ష్ణముగా ప్రతిఘటించును.

ఒక ప్రాణమునకై మరి ఇదరి ప్రాణములర్పించుట

బెంగాలు రైల్వేలైనులో నవోపారా అను స్టేషనువిడిచి పోవుచుండగా ఎటులనో ఒకచిన్న పసిపిల్లతల్లి వడిలోనుండి రైలుక్రిందపడెను. పసిబిడ్డను రక్షించుటకు తల్లి, తండ్రి వెంటనే క్రిందికి దుమికిరి. వెంటనే యితరుల హెచ్చరికవలన రైలువారలకు తెలిసి రైలులోఉన్న ఖుల్నా దవాఖానలో చేర్చిరి పిల్ల, తల్లిప్రమాదావస్థలోనున్నారనియు, తండ్రిమాత్రము కొద్ది గాయములచే బాధపడుచున్నటులను తెలియుచున్నది.

* * * *

అమృతసరు నగరమున ఒక భావినిగురించి హిందు, మహమ్మదీయులకు తగాదా జరిగెను. హిందువులు ఆభావిని ముట్టుకొనకూడదని మహమ్మదీయులును. నగర ప్రజాసౌకర్యార్థమై హిందువులేత్రవ్వించిరని హిందువులును కలహించుచుండిరి. ఇంతలో లోకల్బోర్డువారువచ్చి గ్రామములో గత్తరవున్నదని భావిలోమందు కలిపి, ఆభావిపైని హక్కు విషయమై ప్రభుత్వముతీర్పు చెప్పునంతవరకు ఎవరికిహక్కులేదని భావిని ప్రభుత్వమువారు వశపరచుకొనిరి.

౧౩౦ పండ్లకు గతించిన హరిజనులమతగురువు

కథియవారులో భవనగరు సంస్థానములో సిహాలుమహలు ప్రాంతమునందొక గ్రామమున యోగసాధన నభ్యసించుటలో చాలాకృషిచేసి సఫలుడయిన ఆనందపువాలాజీ అనువాడు మేఘవాలుతాఙజనులకు గురువై, "మితిమీరి ఏపనిచేయకూడదు. అట్లుచేసినచో యావనము నందే శరీర పాటవము తగ్గిపోవును, మనశక్తి కూడా మందగించును చిరకాలము జీవించగోరువారు స్త్రీసాంగత్యమును వర్జించవలెను. సవర్ణులు హరిజనులను సరిగాచూడకపోయినను హరిజనులు హిందూమతమును వదలగూడదు" అని తనశిష్యులకు బోధించుచుండెడివారు. వీరు ౧౩౦ ఏటమృతిజెందిరి. వీరు కొలదికాలములోనే మరణించెదనని తనశిష్యులతో మొదటనే చెప్పిరట.

రైతులకు ఆబోతులసప్లై

యిదివరకు రైతుచేతనే మంచి ఆబోతును కొనిపించి దానిమూలముగా ఆరోగ్యపుపశువృద్ధినికల్పించుటకు రైతుకు ప్రోత్సాహము నిమిత్తము రు ౧౦౦లు యిచ్చుచుండిరి. కోయంబత్తూరుజిల్లాలో సంవత్సరము ౧౬౦ ఆబోతు ఉండునట్లుచేసి జిల్లాలో పలయు రైతులకు, ఫీజువిూదయిచ్చి రెండుసంవత్సరములు ఆరైతువద్ద నేవుంచి రెండుసంవత్సరముల తర్వాత ఎరువుగా యివ్వబడిన ఆబోతుతీసుకొనిన రైతుకు స్వంతహక్కు అగునటుల జరుగుచున్నదని తెలియుచున్నది. ఈవిధానమును ప్రతిజిల్లావారు అవలంభింప చూచుచున్నట్లు తెలియుచున్నది.

ప్రతిజిల్లాబోర్డువారు సం॥౧కి ౨౦ ఆబోతులకొనవలెననియు, అందులకగువ్యయములో రెండుభాగములు ప్రభుత్వమువారినుండి, తక్కుమూడుభాగములు బోర్డువారినుండి భరించవలెననియు బోర్డుప్రెసిడెంటులతో సంప్రదింపులు జరుగుచున్నవి. ఈఆబోతులమూలలో కో-ఆపరేటివ్ సంఘములవారికి యితరసంస్థలకుగాని లేకవ్యక్తులకుగాని రెండు సంవత్సరములు ఒక్కొక్క ఆబోతునిచ్చెదరు. ఈరెండు సంవత్సరములలో ఆరు ఆబోతులను రైతులేర్పరించవలెను. ప్రతిజిల్లాలో మంచివి నవ్రపశువులు ఉండవలెనని ముఖ్యోద్దేశము.

రైతువైస్రాయి బిహారు పర్యటనము

శ్రీరాజప్రతినిధియగు లిన్లిత్గో ప్రభువుగారు వారిసతీమణితోసహా ౨౬ జులై తేది[illegible] రాంచీకివెళ్లిరి. రాంచీకి [illegible] మైళ్లదూర[illegible]న్న సకూరుహాటుఅను గ్రామమునకు బిహా[illegible]కవర్నరుతోసహా వెళ్లిరి. అక్కడిస్వదేశపాఠశాలవారిచే అహ్వానింపబడిరి. రాజప్రతినిధిదంపతులు మొదట ఉత్తమజాతి పశువులమందనుపరీక్షించి తర్వాత పశువులదొడ్లను, పశువులపెంపకస్థలములను, కొంతసేపటివరకు చూచిరి. ఛోటానాగపూరు ఆటలుపాడుచు,పల్లెటూరిపడుచులు పాడుచున్న పాటలను మిక్కిలిశ్రద్ధగా వినుచునిలుచుండెను. తర్వాత సుమారుహాటుఅను గ్రామములోనికెళ్లి గ్రామస్థులయిండ్లను చూచుచు వారిండ్లలో మిక్కిలిచనువుగా సంభాషించుచు, స్త్రీలతో మాటలాడుచు, చిన్నపిల్లలను ముద్దులాడుచు, కమ్మరివాండ్లు పనిచేయుటను, పారిశ్రామికులు నేయుట మొదలగువాటిని చూచి చాలాసంతోషించిరి. గ్రామమునందున్న శ్రీమతి లేడిలిన్లిత్గో గారి పాదములను ముద్దుపెట్టుకొనిరి. రాజప్రతినిధిదంపతులు గ్రామస్థుల [illegible] తెలిపిరి.

మ. ఘ. వ. నైజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

నె 31 రు అప్ మరియు నె 34 రు డౌన్
ప్యాసింజరుబండ్లయొక్క కాలముల మార్పులు

ది 1 సెప్టెంబరు 1936 సం మంగళవారమునుండి నె 31 రు అప్ మరియు నె 34 రు డౌన్ ప్యాసింజరుబండ్లు క్రింద చూపబడిన విధముగా ఖచ్చితముగా మార్పు చేయబడును.

నె 34 రు ప్యాసింజరు			నె [illegible] ప్యాసింజరు		
పూర్ణా	రాక	15-54	జాల్నా	రాక	17-34
	పద	16-04		పద	17-54
పర్భిని	రాక	16-44	పర్భిని	రాక	20-40
	పద	16-52		పద	21-10
జాల్నా	రాక	20-15	పూర్ణా	రాక	21-51
	పద	20-35		పద	22-01
ఔరంగాబాద్	రాక	22-24			

యిదే తారీఖు మొదలుకొని నె 31 రు అప్ ప్యాసింజరుబండి ఉస్మాన్‌పూర్ కుపోను నె 34 డౌన్ ప్యాసింజరుబండి మిర్ఖేల్ స్టేషనులోను ఆగకుండావెళ్లగలవు.

సికింద్రాబాదు
దక్కన్
23 జులై 1936

ఎ. [illegible] వాట్సన్
అఫిసింగు [illegible] సూపరింటెండెంట్